

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 438 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 20 జూలై 2025 | వెల : 4/-




# గేమ్ ఛేంజర్‌గా రింగ్ రైలు

- నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక.. రహదారులు, రైలు మార్గాల విస్తరణ, రవాణా సౌకర్యం మెరుగుకు ప్రాధాన్యం
- అనేక జాతీయ రహదారులు నిర్మించారు. ఇంకా నిర్మాణలో అనేక రహదారులు ఉన్నాయి
- ఇక రైలు మార్గాల విస్తరణ కూడా జరుగుతోంది.
- హైదరాబాద్ చుట్టూ రింగ్ రైలు మార్గాన్ని నిర్మించే ప్రాజెక్టు, దేశంలోనే మొట్టమొదటి రకం ప్రయత్నంగా గుర్తింపు
- ఇటీవల పూర్తయిన ఫైనల్ లొకేషన్ సర్వేతో, ఈ ప్రాజెక్టు దిశగా కీలక అడుగు

హైదరాబాద్

కేంద్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక, నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక.. రహదారులు, రైలు మార్గాల విస్తరణ, రవాణా సౌకర్యం మెరుగుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అనేక జాతీయ రహదారులు నిర్మించారు. ఇంకా నిర్మాణలో అనేక రహదారులు ఉన్నాయి. ఇక రైలు మార్గాల విస్తరణ కూడా జరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణలో కూడా రహదారులు, రైలు మార్గాల విస్తరణ జరుగుతోంది. తాజాగా. హైదరాబాద్ చుట్టూ రింగ్ రైలు మార్గాన్ని నిర్మించే ప్రాజెక్టు, దేశంలోనే మొట్టమొదటి రకం ప్రయత్నంగా గుర్తింపు పొందింది. ఇటీవల పూర్తయిన ఫైనల్ లొకేషన్ సర్వేతో, ఈ ప్రాజెక్టు దిశగా కీలక అడుగు పడింది. సికింద్రాబాద్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లే ఆరు రైలు మార్గాలతో అనుసంధానం కానున్న ఈ ప్రాజెక్టు, రాష్ట్ర రవాణా వ్యవస్థను విప్లవాత్మకంగా మార్చనుంది. హైదరాబాద్ చుట్టూ నిర్మించే ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు రాష్ట్ర రవాణా వ్యవస్థను మార్చివేయనున్న ఒక గేమ్?ఛేంజర్. ఈ 536- 564 కిలోమీటర్ల - మిగతా3లో



## తెలంగాణ హైకోర్టు నూతన సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణస్వీకారం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- గతంలో ఆయన త్రిపుర హైకోర్టు న్యాయమూర్తిగా
- ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరు

తెలంగాణ హైకోర్టు నూతన సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో ఆయన చేత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. గతంలో ఆయన త్రిపుర హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. ఈ ప్రమాణస్వీకారం - మిగతా3లో

# ఇది ఎన్నో ఏళ్ల కల

## దాన్ని ప్రధాని మోదీ సాకారం చేశారు

- 'కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఎన్నో ఏళ్ల కళ
- ప్రధాని మోదీ ఆ కలను సాకారం చేశారు
- డిసెంబర్ వరకు సివిల్ కన్స్ట్రక్షన్ మొత్తం పూర్తి అవుతుంది
- 2026లో మాన్యుఫాక్చరింగ్ మొదలవుతుంది
- ఇంజన్లు, బోగీలు, మెట్రో ట్రైన్స్ తయారీ జరుగుతుంది



హన్మకొండ

నాలుగు దశాబ్దాల ఓరుగలు వాసుల కల సాకారమైందన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. కాజీపేట రైల్వేస్టేషన్‌కు సంబంధించి కోచ్‌ల తయారీ ఫ్యాక్టరీ, వ్యాగన్ తయారీ, ఓవర్ హాలింగ్ పనులు జరుగుతున్న క్రమంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్.. జూన్ 19 కాజీపేటలో పర్యటించారు. అక్కడ జరుగుతున్న పనులను కిషన్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఎన్నో ఏళ్ల కళ. ప్రధాని మోదీ ఆ కలను సాకారం చేశారు. డిసెంబర్ వరకు సివిల్ కన్స్ట్రక్షన్ మొత్తం పూర్తి అవుతుంది. 2026లో మాన్యుఫాక్చరింగ్ మొదలవుతుంది. ఇంజన్లు, బోగీలు, మెట్రో ట్రైన్స్ తయారీ జరుగుతుంది. అతి పెద్ద మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌గా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ - మిగతా3లో



## 2027 నాటికి మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా భారత్

- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా
- 2014లో భాజపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది



## వచ్చే వారం యూకే పర్యటనకు మోదీ..

- ఎఫ్‌టీఏపై సంతకం చేయనున్న ప్రధాని
- మూడేండ్ల చర్చల ఫలితంగా గత మే నెలలో భారత్-యూకేల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది
- దీనిద్వారా యూకేలో భారతీయ వస్తుసేవలకు మార్కెట్ పెరగనుంది

# నేను ఎవరికీ భయపడేది లేదు...

- బండి సంజయ్‌కి స్ట్రాంగ్ కౌంటర్
- హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా
- ఇక నుంచి అక్కడ స్ట్రైట్ ఫైట్ ఉంటుంది
- స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదు
- రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చా
- దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారు



హైదరాబాద్

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హుజురాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఈటల రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్ట్రైట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ - మిగతా3లో



## హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం

- 9 జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ
- రాబోయే రెండు గంటల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాలకు మినహా అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ



## ఏకపక్ష ఆంక్షలను ఎప్పటికీ పాటించబోం

- ఈయూపై భారత్ ఆగ్రహం
- ద్వంద్వ ప్రమాణాలు పాటించడం మంచిది కాదు
- ముఖ్యంగా ఇంధన వాణిజ్య విషయంలో అలా చేయడం తగదు
- ఏకపక్షంగా విధించే ఆంక్షలను భారత్ ఎప్పటికీ పాటించదు

### వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌కు లీగల్ నోటీసులు పంపిన పైలట్ల సంఘం..

# క్షమాపణలు చెప్పాలని డిమాండ్!

జూన్ 12 అహ్మదాబాద్ విమానం ప్రమాదంపై విదేశీ మీడియా తప్పుడు వార్తలపై ఇండియన్ పైలట్ల సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌కు లీగల్ నోటీసులు పంపింది. తప్పుడు కథనాలు ప్రచారం చేసినందుకు రెండు సంస్థలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఇండియన్ పైలట్ల సంఘం అధ్యక్షుడు ఎసీ రంధవా మాట్లాడుతూ తాము చట్టపరమైన చర్యలు ప్రారంభించామన్నారు. ఆయా వార్తా కథనాలపై ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌కు నోటీసులు పంపినట్లు చెప్పారు. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశామన్నారు. సంస్థలకు పంపిన మెయిల్‌లో ధ్రువీకరించని సమాచారంతో ప్రమాదంపై పదే పదే తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారంటూ తమకు తెలిసిందని పెలట్ల సంఘం పేర్కొంది. ఈ ప్రమాదం ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపింది. అధికారికంగా నిర్ధారణ లేకుండా ప్రమాదానికి గల కారణాలపై ఊహాగానాలు చేస్తూ మరణించిన పైలట్లదే తప్పు అని ఏ వార్తనైనా మీడియా సంస్థలు ప్రచారం చేయకూడదని పైలట్ల సంఘం పేర్కొంది. ఊహాజనిత సమాచారంతో వార్తలు ప్రచురించడం బాధ్యతారహితమైన చర్య అని, మరణించిన పైలట్ల ప్రతిష్టకు తీవ్రమైన, కోలుకోలేని నష్టాన్ని కలిగించిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. మృతి చెందిన పైలట్లతో పాటు ప్రయాణికుల కుటుంబాలు తీవ్రంగా ఆవేదన గురువుతున్నాయని పేర్కొన్నారు. ఈ నెల 17న ప్రచురించిన వార్తపై వెంటనే సమీక్షించి సవరించాలని రాయిటర్స్‌కు సూచించింది. 'పైలట్లదే కారణం' అన్న ఏ విషయాన్ని అయినా తొలగిస్తూ




వివరణ ఇవ్వాలని పైలట్ల సంఘం రాయిటర్స్‌ను సూచించింది. ఈ విషయంలో స్పందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని నోటీసుల్లో హెచ్చరించింది. ఎన్‌టీఎస్‌బీ బోర్డు ప్రకటనపై పైలట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంధవా హర్షం వ్యక్తం చేశారు. యూఎస్ ఫెడరల్ ఏజెన్సీ అయిన నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (%చీుూదీ%) ఇటీవలి విమా ప్రమాదం మీడియా కవరేజీని తీవ్రంగా తప్పుపట్టింది. ఎయిర్ ఇండియా 171 కూలడంపై వచ్చిన వార్తలన్నీ ఊహాజనితమైనవని ఎన్‌ఎస్‌బీటీ చైర్ జెన్నిఫర్ హోమెండి పేర్కొన్నారు. భారతదేశ ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది.

# రూ.14లక్షల కోట్లతో..
# చైనా 'మెగా డ్యామ్' పనులు ప్రారంభం

ఇంటర్నెట్ డెస్క్: ప్రపంచంలోనే అత్యంత భారీ జల విద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణాన్ని చైనా ప్రారంభించింది. శనివారం మొదలైన ఈ ప్రాజెక్టు పనుల కార్యక్రమంలో చైనా ప్రధాని లీ కియాంగ్ పాల్గొన్నారు. టిబెట్‌లోని యార్లంగ్ జాంగ్బో (బ్రహ్మపుత్ర) నదిపై చేపడుతోన్న ఈ వివాదాస్పద ప్రాజెక్టు కోసం డ్రాగన్ దాదాపు 1.2 ట్రిలియన్ యువాన్‌లు (సుమారు రూ.14లక్షల కోట్లు) ఖర్చు పెట్టనున్నట్లు అంచనా. ఈ ప్రాజెక్టుపై భారత్, బంగ్లాదేశ్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ డ్రాగన్ మాత్రం మొండిగా ముందుకు పోతున్నట్లు కనిపిస్తోంది. 'చైనా యాజియాంగ్ గ్రూపు' పేరుతో కొత్తగా ఓ సంస్థను ఏర్పాటు చేసి.. ఈ ప్రాజెక్టు బాధ్యతలు దీనికి అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టులో మొత్తం ఐదు డ్యామ్‌లు ఉండనున్నాయి. టిబెట్‌లోని నైంగ్చీ నగరంలో.. భారీ స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా దీన్ని చేపడుతున్నారు. ఈ విద్యుత్‌ను బయటకే సరఫరా చేయనున్నప్పటికీ స్థానిక అవసరాలకు కూడా కొంతమేర వినియోగించనున్నట్లు సమాచారం.

**ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టు..**

భారీ ఖర్చుతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు.. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనదిగా నిలువనుంది. దీనిద్వారా ఏటా 300 బిలియన్ కిలోవాట్-అవర్స్ విద్యుత్తును ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం. ఇది చైనా గతంలో నిర్మించిన ప్రపంచంలో అతిపెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్‌కన్నా మూడురెట్లు భారీది. బ్రహ్మపుత్ర నది 'గ్రేట్ బెండ్'గా పిలిచే భారీ వంపు ప్రాంతంలో రెండువేల మీటర్ల దిగువకు ప్రవహిస్తుంది. స్వల్పదూరంలో నిటారుగా పడటంవల్ల అక్కడ జల విద్యుత్తు ఉత్పత్తికి అవకాశాలున్నాయి.

**భారత్ ఆందోళన వ్యక్తం చేసినా..**

హిమాలయాల్లో టిబెట్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్‌కు నది గమనంలో వంపు తిరిగే చోట ఈ డ్యామ్‌ను నిర్మిస్తున్నారు.



భారీ డ్యామ్ నిర్మాణం వల్ల ఇక్కడి భౌగోళిక ప్రదేశానికి, పర్యావరణానికి తీరని నష్టం కలగవచ్చనే అభిప్రాయాలున్నాయి. దీనివల్ల అరుణాచల్‌తోపాటు అస్సాం రాష్ట్రాలపై ప్రతికూల ప్రభావం పడుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ రెండు దేశాల మధ్య సంఘర్షణ సంభవిస్తే చైనా ఈ డ్యామ్ నుంచి ఒక్కసారిగా భారీ పరిమాణంలో నీటిని విడుదలచేస్తే అక్కడి భూభాగాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది.

**మొండిగా ముందుకు..**

దీనిపై భారత విదేశాంగ ఇటీవల స్పందిస్తూ.. ఈ ప్రాజెక్టుపై పర్యవేక్షణ కొనసాగిస్తామని, తమ దేశ ప్రయోజనాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఎగువ ప్రాంతాల్లో నిర్మించే ప్రాజెక్టుల వల్ల దిగువన ఉన్న ప్రాంతాలకు హాని కలగకుండా చూసుకోవాలని చైనాకు సూచించింది. ఈ నేపథ్యంలో తన నిర్ణయాన్ని సమర్థించుకున్న చైనా.. ఈ ప్రాజెక్ట్ విషయంలో అనేక శాస్త్రీయ అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని, భారత్, బంగ్లాదేశ్‌లపై ఎటువంటి ప్రతికూల ప్రభావం చూపదని తెలిపింది. భారత్‌లో నదీ ప్రవాహంపై ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొంది.

### ఉక్రెయిన్‌పై మళ్లీ విరుచుకుపడ్డ రష్యా..

# 300కు పైగా డ్రోన్‌లతో దాడి

రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్నాయి. అయినా ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా రష్యా సైన్యం ఉక్రెయిన్‌పై 300కు పైగా డ్రోన్లు, 30 క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడిలో అనేక ఉక్రెయిన్‌లో అనేక నివాస భవనాలు, ఆస్పత్రులు, వాహనాలు ధ్వంసమైనట్లు తెలిసింది. భవనాల శిథిలాల కింద అనేక మంది అమాయక ప్రజలు చిక్కుకున్నారని, వారిని బయటకు తెచ్చేందుకు భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని ఉక్రెయిన్ మీడియా తెలిపింది. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించింది. రష్యన్ దళాలు ఉక్రెయిన్‌లోని ఒడెసా నగరంపై 20కి పైగా డ్రోన్లు, పదుల సంఖ్యలో క్షిపణులు ప్రయోగించింది. దాంతో భారీ ఆస్తి నష్టం సంభవించింది. ఈశాన్య సుమీ ప్రాంతంలో కీలకమైన మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. అయితే ఈ యుద్ధం సమయంలో తమకు అండగా ఉంటూ ఆయుధాలను సరఫరా చేస్తున్న మిత్ర దేశాలకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపారు. రష్యాతో జరుగుతున్న యుద్ధాన్ని ఎదుర్కోవడానికి ఉక్రెయిన్‌కు ఆస్ట్రేలియా ఆయుధ సాయం చేస్తోంది. ఇందులోభాగంగా శనివారం కీవ్‌కు %వీ1ూా%1 అబ్రమ్స్ ట్యాంకులను



అందజేసింది. ఇతర సామగ్రిని రాబోయే నెలల్లో పంపనున్నట్లు ఆస్ట్రేలియా రక్షణమంత్రి రిచర్డ్ మార్లెస్ పేర్కొన్నారు. కీవ్‌పై మాస్కో చేస్తున్న చట్టవిరుద్ధమైన, అనైతిక దండయాత్రకు వ్యతిరేకంగా తాము ఈ సాయాన్ని అందిస్తున్నామని ఆస్ట్రేలియా రక్షణ మంత్రి తెలిపారు.

## 2027 నాటికి మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా భారత్



**ఇంటర్నెట్ డెస్క్:** ఎన్డీఏ పాలనలో భారత్ ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ.. వేగంగా ముందుకు వెళ్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. 2027 నాటికి దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపుర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. 2014లో భాజపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. పదేళ్లలో దేశాభివృద్ధిలో 60శాతం పెరుగుదల చోటుచేసుకుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 45వేల కిలో మీటర్ల రైల్వే లైన్లు, రోడ్లు నిర్మించామని అమిత్ షా అన్నారు. ప్రధానిగా ఉన్న సమయంలో అటల్ బిహారీ వాజ్‌పేయి దేశాన్ని 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చితే.. మోదీ దానిని నాలుగో స్థానానికి తీసుకువచ్చారన్నారు. త్వరలో భారత్‌ను ప్రపంచంలోనే మూడో ఆర్థిక శక్తిగా మార్చేందుకు తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెడతానని ప్రధాని మోదీ ప్రతిజ్ఞ చేశారని.. దానికోసం తామందరం పని చేస్తున్నామని అన్నారు. దేవభూమిగా పేరుగాంచిన ఉత్తరాఖండ్‌కు రానున్న రోజుల్లో ప్రపంచం నలుమూలల నుంచి అనేక మంది పర్యాటకులు వచ్చేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. దేశ ఆర్థిక వృద్ధిని తెలియజేసే ఐఎంఎఫ్ అంచనాలను ఉటంకిస్తూ..అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే ప్రపంచ ఆర్థిక ర్యాంకింగ్స్‌లో మనకంటే ముందు ఉన్నాయని అమిత్ షా అన్నారు. ఇదే విధంగా మనం ముందుకు సాగితే మరో మూడేళ్లలో జర్మనీని దాటుకొని.. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని పేర్కొన్నారు. ఇందుకోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వ్యాపార నిర్వహణ, దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచంలోని వివిధ కంపెనీలను ఆహ్వానించడం మొదలైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## వచ్చే వారం యూకే పర్యటనకు మోదీ




**న్యూఢిల్లీ:** రెండు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వచ్చే వారం యూకే వెళ్లనున్నారు. జూలై 23 నుంచి 26 వరకు యునైటెడ్ కింగ్డమ్‌తోపాటు, మాల్దీవుల్లో మోదీ పర్యటిస్తారు. ఇందులో భాగంగా జూలై 23-24 తేదీల్లో యూకే వెళ్తారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయనున్నారు. అదేవిధంగా రక్షణ, భద్రతా రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను విస్తరించుకునేందుకు యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో చర్చలు జరుపనున్నారు. మూడేండ్ల చర్చల ఫలితంగా గత మే నెలలో భారత్-యూకేల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీనిద్వారా యూకేలో భారతీయ వస్తుసేవలకు మార్కెట్ పెరగనుంది. అలాగే ఇండియాలో బ్రిటిష్ కంపెనీల ఉత్పత్తులు, సేవల లభ్యత అధికం కానుంది. ఎఫ్‌టీఏ వల్ల రెండు దేశాల్లో ఉద్యోగాలు, అభివృద్ధి రేటు, ఎగుమతులు పెరుగుతాయి. ఈ ఒప్పందంతో భారత్ నుంచి యూకేకు ఎగుమతి అయ్యే వివిధ రకాల సరకుల్లో 99శాతం వాటిపై సుంకాలు (టారిఫ్‌లు) రద్దవుతాయి. ఇక యూకే నుంచి భారత్ దిగుమతి చేసుకునే విస్కీ, కార్ల వంటి 90 శాతం ఉత్పత్తులపై సుంకాలు తగ్గనున్నాయి. యూకే పర్యటన అనంతరం ప్రధాని మోదీ మాల్దీవులకు చేరుకోనున్నారు. జూలై 25-26 తేదీల్లో ఆ దేశంలో పర్యటించనున్నారు. 60వ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవుతారు. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు భారత్ పట్ల అనుసరించిన వ్యతిరేక వైఖరి కారణంగా గతేడాది ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. చైనా అనుకూలుడిగా పేరున్న ముయిజ్జు అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత టర్కీ, చైనాల్లో పర్యటించారు. ఆ తర్వాత భారత్ బలగాలు మాల్దీవులను విడిచివెళ్లిపోవాలని షరతు విధించిన విషయం తెలిసిందే. ఈ ప్రతిష్ఠంభన తర్వాత ప్రధాని మోదీ మాల్దీవుల్లో పర్యటించడం ఇదే మొదటిసారి.

## ఏకపక్ష ఆంక్షలను ఎప్పటికీ పాటించబోం

**ఇంటర్నెట్ డెస్క్:** రష్యా ఇంధన దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు చెందిన భారత చమురు రిఫైనరీపై ఐరోపా సమాఖ్య (ఈయూ) ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అయితే ఈయూ చర్యలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ద్వంద్వ ప్రమాణాలు పాటించడం



మంచిది కాదని.. ముఖ్యంగా ఇంధన వాణిజ్య విషయంలో అలా చేయడం తగదని వ్యాఖ్యానించింది. ఏకపక్షంగా విధించే ఆంక్షలను భారత్ ఎప్పటికీ పాటించదని పేర్కొంది. దేశంలోని పౌరుల ప్రాథమిక అవసరాలను తీర్చడానికి వారికి ఇంధన భద్రతను అందించడం కేంద్ర ప్రభుత్వం ముఖ్య బాధ్యతగా అభివర్ణించింది. ఐరోపా సమాఖ్య తగ్గించిన ధరల పరిమితి ప్రస్తుతం బ్యారెల్‌కు 60 డాలర్లుగా నిర్ణయించింది. అంటే రష్యా తన ముడిచమురును భారత్ వంటి దేశాలకు తక్కువ ధరలకే విక్రయించాల్సి వస్తుంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద చమురు ఉత్పత్తిదారుగా రష్యా ఉంది. తాజా నిర్ణయంతో భారత్ లబ్ధి పొందనుంది. మన దేశం మొత్తం చమురు దిగుమతుల్లో రష్యా వాటా దాదాపు 40 శాతంగా ఉంది. మొదటిసారిగా భారత్‌లో అతిపెద్ద రాస్‌నెఫ్ట్ రిఫైనరీ కోసం ఫ్లాగ్ రిజిస్ట్రీని నియమిస్తున్నామని ఈయూ ఫారిన్ పాలసీ చీఫ్ కాజా కల్లాస్ పేర్కొన్నారు. తాము రష్యాపై కఠిన వైఖరితో ఉన్నామని.. ఇప్పటివరకు ఆ దేశంపై విధించిన బలమైన ఆంక్షల్లో ఇదీ ఒకటని కల్లాస్ వెల్లడించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగిస్తున్నందుకు క్రెమ్లిన్ యుద్ధ బడ్జెట్‌ను మరింత తగ్గిస్తున్నామని.. నిధులు అందకుండా రష్యా బ్యాంకులపై పరిమితులు విధిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే షాడో ఫ్లీట్ నౌకలపై ఆంక్షలు పెట్టినట్లు వెల్లడించారు. మరోవైపు రష్యాతో వాణిజ్య బంధాన్ని తెంచుకోకుంటే సుంకాలు విధిస్తామంటూ నాటో చీఫ్ చేసిన వ్యాఖ్యల పైనా ఇప్పటికే భారత్ ఘాటుగా స్పందించిన విషయం తెలిసిందే.

# గేమ్ ఛేంజర్‌గా రింగ్ రైలు

-మొదటిపేజీ తరువాయి

పొడవైన రైలు మార్గం, సికింద్రాబాద్ నుంచి విజయవాడ, గుంటూరు, వరంగల్, నిజామాబాద్, మెదక్, ముంబై, వికారాబాద్ వంటి ఆరు కీలక రైలు మార్గాలతో అనుసంధానం కానుంది. దేశంలోనే మొట్టమొదటి రింగ్ రైలు ప్రాజెక్టుగా, ఇది హైదరాబాద్‌లోని ప్రధాన రైల్వే స్టేషన్లపై ఒత్తిడిని తగ్గించడంతో పాటు, చుట్టుపక్కల జిల్లాలకు సమర్థవంతమైన కనెక్టివిటీని అందిస్తుంది. ఈ ప్రాజెక్టు 8?10 జిల్లాలను (మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, యాదాద్రి?భువనగిరి, సిద్దిపేట, జనగామ, కామారెడ్డి) కలుపుతూ, కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణంతో ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుంది. ఇది స్థానిక వ్యవసాయ, వ్యాపార, విద్య, ఆరోగ్య, పర్యాటక రంగాలను బలపరుస్తుంది, రైస్, మొక్కజొన్న, పత్తి, పసుపు వంటి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఊతమిచ్చే అవకాశం ఉంది. ఈ రైలు మార్గం ప్రధానంగా గూడ్స్ రైళ్లను సికింద్రాబాద్, హైదరాబాద్, నాంపల్లి స్టేషన్ల గుండా వెళ్లకుండా ఇతర రూట్లలోకి మళ్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనివల్ల ఈ స్టేషన్లపై ఒత్తిడి తగ్గి, సరుకు రవాణా సమర్థత పెరుగుతుంది. సిమెంట్, క్లింకర్ వంటి పరిశ్రమలకు ఈ మార్గం ఒక వరంగా మారనుంది. దక్షిణ మధ్య రైల్వే మూడు ఎలైన్మెంట్ ఆప్షన్లను ప్రతిపాదించింది, వీటిలో ఆప్షన్?2 జనగామ, కామారెడ్డి జిల్లాలను కూడా కలుపుతుంది. ఈ ఆప్షన్లు వివిధ జిల్లాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడ్డాయి, తుది ఎలైన్మెంట్ ఖరారు కోసం విశ్లేషణ జరుగుతోంది. ఈ ప్రాజెక్టు హైదరాబాద్‌లోని రద్దీని తగ్గించడంతో పాటు, రీజనల్ రింగ్ రోడ్‌తో సమన్వయంతో కొత్త శివారు పట్టణాలు, పారిశ్రామిక జోన్ల అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఇది రాష్ట్రంలోని సామాజిక?ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేస్తూ, హైదరాబాద్‌ను ఒక ప్రపంచ స్థాయి నగరంగా మరింత బలోపేతం చేస్తుంది.

# హుస్నాబాద్‌లో 'స్టీల్ బ్యాంక్'



**కరీంనగర్ :** సరికొత్త కార్యక్రమానికి పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించి దిశగా అడుగు వేసింది. స్టీల్ సామాగ్రి వాడకం తప్పని సరి చేసేలా వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతల ను అప్పగిం చింది. ప్లాస్టిక్?.. ప్రతి ఒక్కరి జీవితంలో విడదీయలేని భాగంగా మారిపోయింది. ఆహార పదార్థాలు, పానీయాలను ప్యాక్ చేయటం దగ్గరి నుంచి ప్రతి వస్తువు తయారీలోనూ దీన్ని వాడుతున్నారు. ఓవైపు ప్లాస్టిక్ తో అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నప్పటికీ? పరిస్థితుల్లో పెద్దగా మార్పులు రావటం లేదు. ముఖ్యంగా ఫంక్షన్ల వేళ? సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తెగ వాడేస్తున్నారు. తద్వారా ఆరోగ్యానికి కాదు? పర్యావరణ సమస్యలు కూడా రెట్టింపవు తున్నాయి. రోజురోజూ ప్లాస్టిక్ కాలుష్యం పెరిగిపోతున్న నేపథ్యంలో?. పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. స్టీల్ సామాగ్రి వాడకం తప్పని సరి చేసేలా వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా హుస్నాబాద్ నియోజవర్గ పరిధిలోని 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలను అప్పగించింది. ఇక నుంచి నియోజకవర్గ పరిధిలో జరిగే పెళ్ళిళ్ళు, శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించే దిశగా ముందుకెళ్లనున్నారు. వీటికి బదులుగా స్టీల్ సామాగ్రిని వాడేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ స్టీల్ బ్యాంక్ లో?. టిఫిన్ ప్లేట్స్,లంచ్ ప్లేట్స్ ,వాటర్, టీ గ్లాస్ లు, కప్స్, డిష్ లు ,బకెట్లు , చెంచాలు ,వంటలకు అవసరమైన గిన్నెలు తదితర వస్తువులు అందుబాటులో ఉంటాయిప్లాస్టిక్‌కు బదులు స్టీల్ వాడకాన్ని ప్రోత్సహించే దిశగా ఈ స్టీల్ బ్యాంకులు పని చేస్తాయి. మంత్రి పొన్నం చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ద్వారా ప్రజా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజారోగ్యం దిశగా ఈ తరహా కార్యక్రమం చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారుతెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారికి స్వాగతం. హుస్నాబాద్ నియోజకవర్గం గ్రామీణ ప్రాంత నియోజకవర్గం. ఇక్కడ 160 గ్రామాలు ఉన్నాయి. 270 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నాం.. అందులో 500,400,300 కిట్స్ ఉన్నాయి. ఈ జిల్లా ఆదర్శంగా ఉండాలని స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాను. నా నియోజకవర్గంలో ఎవరూ అనారోగ్యం బారిన పడకుండా ఉండాలని స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాను" అని చెప్పుకొచ్చారు."340 హోటల్ లలో 3400 స్టీల్ గ్లాస్ లు పంపిణీ చేశాం. 74 వేల రైస్ ప్లేట్స్ ఈ నియోజకవర్గంలో పంపిణీ చేస్తున్నాం. నియోజకవర్గం ప్లాస్టిక్ రహితంగా ఉండాలని అధికారులను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ నిషేధించేలా స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాం. ప్లాస్టిక్ దూరం పెడితే మీరు అనారోగ్యాలను దూరం పెట్టినట్టే. నన్ను ఆశీర్వదించి గెలిపించిన మీకు అండగా ఉంటా. మట్టి పత్రాలు ప్రోత్సహించే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. ప్లాస్టిక్ వాడడం మంచిది కాదు అని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు చూపించాలి" అని మంత్రి పొన్నం వివరించారు. ప్లాస్టిక్ ను దూరం పెడితేనే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్లాస్టిక్ ను దూరం పెట్టేలా మంత్రి పొన్నం ప్రభాకర్ స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని ప్రశంసించారు. పర్యావరణాన్ని మనమే కాపాడుకోవాలని పిలుపునిచ్చారు."ప్లాస్టిక్ తో మనకు ఇబ్బందులు వస్తాయి. కాన్సర్ తో పాటు ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. కరోనా తరువాత ఆరోగ్యం మీద చాలా అవగాహన వచ్చింది. ఒకే సారి 70 వేల మంది తినేలా ఈరోజు స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మన కంటే ముందు తరం వారు చాలా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకున్నారు. వారి చాలా ఆరోగ్యంగా ఉన్నారు" అని మంత్రి సురేఖ గుర్తు చేశారు."ప్లాస్టిక్ వందల సంవత్సరాలు భూమిలో కలిసిపోవు. భూమి ,నీటి కాలుష్యాన్ని చేస్తాయి. మురుగు నీరు వెళ్లకుండా అడ్డుపడుతుంటాయి. మీ ఆకలి తన ఆకలి అనుకొని సేవ చేసే వ్యక్తి పొన్నం ప్రభాకర్. వారి నాన్న పేరు మీద స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నారు. మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేయటం దుర దృష్టితో ఆలోచించిన వ్యక్తి. ఇక నుండి ప్లాస్టిక్ మేము ముట్టుకోము అని మహిళలకు ప్రమాణం చేయాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను మన జీవితంలో నుండి దూరం చేయాలి" అని మంత్రి కొండా సురేఖ కోరారు.

# కవితను వాస్తు దోషం పీడిస్తోందా



**హైదరాబాద్ :** ఇంటి వాస్తు.. ఇది చాలామంది నమ్మకం. ఈ వాస్తు బాగుంటేనే మనకు మంచి జరుగుతుంది అని.. తాము చేసే అన్ని కార్యక్రమాలలో విజయం సాధిస్తామని నమ్ముతూ ఉంటారు. అందులో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన ఎమ్మెల్సీ కవిత కూడా వాస్తు మార్పులు చేయిస్తున్నారు. గతంలో ఎంపీగా ఉన్న సమయంలో ఆమె హైదరాబాదులో గాంధీనగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండేవారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా కవితకు సరైన నివాసం లేదు. అప్పటి ఎన్నికల్లో ఆమె తన సిట్టింగ్ స్థానం అయిన నిజామాబాద్ పార్లమెంటు నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత బంజారా హిల్స్‌లోని నంది నగర్‌లో సొంత ఇంటిని నిర్మించుకున్నారు కవిత. అయితే ఆ ఇంట్లోకి వెళ్లిన నాటి నుంచి ఆమెకు సరిగ్గా కలిసి రాలేదని ప్రచారం జరుగుతుంది. దాదాపు రెండు సంవత్సరాల పాటు దగ్గరుండి ఎంతో ఇష్టంగా కట్టించుకుని ఇంట్లోకి గృహప్రవేశం చేసిన కవితకు.. ఆ తర్వాత నుంచి ఇబ్బందులు మొదలయ్యాయని ఆమె అనుచరులు చెబుతూ ఉంటారు. ఆ ఇంట్లోకి వచ్చిన నాటి నుంచి ఈడి కేసులు, సిబిఐ కేసులతో ఆమె సతమతమైంది. నందినగర్‌లోని తన ఇంట్లో ఉన్న సమయంలోనే ఈడి అధికారులు ఆమెను అరెస్టు చేసి ఢిల్లీకి తీసుకెళ్లారు. ఆ తర్వాత దాదాపు ఆరు నెలపాటు జైలు జీవితం గడిపిన కవిత ..మళ్లీ అదే ఇంటికి వచ్చారు. జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత పార్టీ కార్యక్రమాల్లో ఆమెకు స్థానం దక్కడం లేదని కొంత నిరాశకు గురై తన తండ్రికి లేఖ రాశారు కవిత. తర్వాత పార్టీని, కేటీఆర్‌ని, హరీష్ రావుని ఇన్ డైరెక్ట్‌గా విమర్శిస్తూ వస్తున్నారు.అయితే కవిత ఇంతలా విమర్శలు చేస్తున్నా? బిఆర్ఎస్ అగ్ర నేతలతో పాటు అందరూ లైట్ తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కవిత ఓ సిద్ధాంతి సూచనల మేరకు వాస్తు మార్పులకు సిద్ధమయ్యారు. నెల క్రితమే తన ఇంటి పక్కనే ప్రారంభించిన తెలంగాణ జాగృతి కార్యాలయంలో కూడా వాస్తు మార్పులు చేపట్టారు. ప్రధానంగా ఆమె ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి ముందు గోడను తొలగించారు. ఈ మధ్యకాలంలోనే పూజ కార్యక్రమాలు పూర్తి చేసి మొదలుపెట్టిన జాగృతి కార్యాలయం ఎంట్రెన్స్ కూడా పక్కకు మార్చారు. ఇక ప్రస్తుతం ఆమె నివాసం ఉంటున్న ఇంట్లోకి ప్రవేశించే ప్రధాన ద్వారాన్ని పక్కకు మార్చుతున్నారు. ఇప్పుడు వాయువ్య మూలలో ఉన్న ప్రధాన ద్వారాన్ని ఇంటి మధ్యలోకి మారుస్తున్నారు. పైన ఉన్న ఇల్లు సింహద్వారానికి ఎదురుగా.. ఈ ప్రధాన ద్వారం వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా తన ఇంట్లో నుంచి జాగృతి కార్యాలయంలోకి వెళ్లడానికి కూడా ప్రత్యేక ద్వారాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఆషాడ మాసం పూర్తయి? శ్రావణమాసం వచ్చేలోపు ఈ వాస్తు మార్పులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు ఎమ్మెల్సీ కవిత.ఇప్పుడు తనకు మంచి జరగడం లేదని.. త్వరలో తనకు మంచి రోజులు రాబోతున్నాయని చెబుతున్నారు ఎమ్మెల్సీ కవిత. ఇంటి వాస్తు బాగా లేకపోవడం వల్లే ఇబ్బందుల పాలవుతుందని కవిత అనుచరులు కూడా అనుకుంటున్నారు. నిజంగా వాస్తు దోష మే కవితకు బ్యాడ్ డేస్ తీసుకొచ్చిందా.. తాజా మార్పులతో మళ్లీ ఆమె ట్రాక్‌లోకి వస్తారా..? లెట్స్ వెయిట్ అండ్ సీ.

## బోల్సొనారోపై ఆంక్షలు..
## బ్రెజిల్ 'జడ్జి' వీసా రద్దు చేసిన అమెరికా

**ఇంటర్నెట్ డెస్క్:** బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సొనారో కాలి చీలమండకు ఎలక్ట్రానిక్ పర్యవేక్షక పరికరాన్ని అమర్చి ఆయన కదలికల్ని గమనించాలని ఆ దేశ సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ చర్యలపై అమెరికా దీటుగా స్పందించింది. బోల్సొనారోపై ఆంక్షలు విధించిన బ్రెజిల్ న్యాయమూర్తి వీసా రద్దు చేసింది. అంతకుముందు ట్రంప్ స్పందిస్తూ.. తన మిత్రుడైన బోల్సొనారో పట్ల బ్రెజిల్ న్యాయవ్యవస్థ అన్యాయంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు బోల్సొనారోపై బ్రెజిల్ సుప్రీం ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రుబియో ఆరోపించారు. న్యాయస్థానం చర్యలు బ్రెజిలియన్ల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే కాకుండా అమెరికన్లను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నమేనని మండిపడ్డారు. బోల్సొనారోపై ఆంక్షలు విధించిన జడ్జితోపాటు ఆయనకు మద్దతుగా నిలిచిన న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులకు కూడా వీసా ఆంక్షలు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

## తెలంగాణ హైకోర్టు నూతన సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణస్వీకారం

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. నూతన సీజేగా ప్రమాణం చేసిన ఏకే సింగ్ కు అభినందనలు తెలియజేశారు. కాగా ఇటీవల దేశంలో ఐదుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులను బదిలీ చేస్తూ, ఐదు హైకోర్టులకు కొత్త సీజేలను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణతో పాటు త్రిపుర, మద్రాస్, రాజస్థాన్ హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులు బదిలీ అవ్వగా.. మధ్యప్రదేశ్, ఝార?ండ్, కర్ణాటక, గువాహటి, పట్నా హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులు నియమితులయ్యారు.

**ఏకే సింగ్ గురించి క్లుప్తంగా...**

న్యాయకోవిదుల కుటుంబంలో మూడో తరానికి చెందిన జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ 1965 జూలై 7న డాక్టర్ రాంగోపాల్‌సింగ్, డాక్టర్ శ్రద్ధ సింగ్ దంపతులకు జన్మించారు. ఆయన తల్లివైపు కుటుంబానికి చెందిన తాత జస్టిస్ బీపీ సిన్హా సుప్రీంకోర్టు ఆరో ప్రధాన న్యాయమూర్తిగా, మరో తాత అయిన జస్టిస్ శంభుప్రసాద్ సింగ్ పట్నా హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. సమీప బంధువులైన జస్టిస్ బిశ్వేశ్వర్ ప్రసాద్, జస్టిస్ శివకీర్తి సింగ్ సుప్రీంకోర్టు జడ్జీలుగా పనిచేశారు. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ ఆనర్స్, న్యాయశాస్త్రంలో డిగ్రీ పొందిన ఏకే సింగ్ 1990లో ఉమ్మడి పట్నా హైకోర్టులో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1990 నుంచి 2000 వరకు పట్నా హైకోర్టులో, 2001 నుంచి 2012 వరకు జార?ండ్ హైకోర్టులో న్యాయవాదిగా పలు కీలక కేసులు వాదించారు. 2012లో జార?ండ్ హైకోర్టు అదనపు న్యాయయమూర్తిగా, 2014లో శాశ్వత న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 2022లో జార?ండ్ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌గా సేవలు అందించి, 2023లో త్రిపుర హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా పదోన్నతి పొందారు. తాజాగా తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై రానున్నారు.

## 'ఇది ఎన్నో ఏళ్ల కల.. దాన్ని ప్రధాని మోదీ సాకారం చేశారు'

-మొదటిపేజీ తరువాయి

నిలుస్తుంది. భారత్ లోనే అతిపెద్ద మెగా మ్యాన్ ఫ్యాక్టరీగా కాజీపేట్‌ను రూపొందిస్తున్నాం.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాలతో మరింత అభివృద్ధి చేస్తాం' అని అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**'40 ఏళ్ల ఓరుగల్లు వాసుల కల సాకారమైంది'**

40 ఏళ్ల ఓరుగల్లు వాసుల కల సాకారమైందన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. ' వ్యాగన్ తయారీ, కోచ్‌ల తయారీ, ఓవర్ హాలింగ్ మూడు యూనిట్లు మంజూరు చేశాం. మూడువలే మందికి నేరుగా ఉపాధి కలుగుతుంది. ఓరుగల్లు అభివృద్ధి కోసం కేంద్రం ఎన్నో నిధులు ఇచ్చింది. మోదీ గ్యారంటీ అంటే తప్పకుండా నెరవేరతుంది. వేయి స్తంభాల మంటపం, రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేశాము.త్వరలో వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్ వస్తుంది. వరంగల్‌కు మోదీ ఏం ఇచ్చారో.. వరంగల్‌కు వచ్చి చూసి మాట్లాడాలి. తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్స్ అభివృద్ధి చేశాం. మరిన్ని రైల్వే లైన్స్ అభివృద్ధికి పనులు చేస్తున్నాం. వరంగల్ అభివృద్ధి, తెలంగాణ అభివృద్ధి పట్ల బీజేపీ కమిట్మెంట్‌తో ఉంది. స్థానికంగా భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ సిఫార్సు చేస్తే ఉద్యోగాలు కల్పిస్తాం' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## నేను ఎవరికీ భయపడేది లేదు

-మొదటిపేజీ తరువాయి

బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని గుర్తుచేశారు ఎంపీ ఈటల రాజేందర్. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. దేశ ప్రధాని మోదీ వ్యక్తుల కోసం కాకుండా.. వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తున్నారని నొక్కిచెప్పారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. వారు ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని అని విమర్శించారు ఎంపీ ఈటల రాజేందర్. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుపాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటుందని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం



**హైదరాబాద్:** నగరంలో ఇవాళ కూడా పలు ప్రాంతాల్లో వర్షం మొదలైంది. ఉప్పల్, తార్నాక, సీతాఫల్‌మండి, చిలకలగూడ, సికింద్రాబాద్, మారేడుపల్లి, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, బొల్లారం, అల్వాల్, ఎల్‌బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్‌లో కుండపోత వర్షం కురుస్తోంది. తెలంగాణలో 9 జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. రాబోయే రెండు గంటల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.

ఆదిలాబాద్, హైదరాబాద్, జనగాం, మహబూబ్‌నగర్, మెదక్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, నల్గొండ, రంగారెడ్డి, యాద్రాది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయ్యింది. ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాలకు మినహా అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ అయ్యింది. కాగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీరంగూడ, ఆర్‌సీ పురం, మియాపూర్, సెరిలింగంపల్లి, చంద్రాయణగుట్ట, హయత్‌నగర్, బాలాపూర్, శంషాబాద్, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో చెదురుమదురుగా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా, శుక్రవారం ఏకధాటిగా నాలుగు గంటల పాటు కురిసిన వానతో నగరంలో పలు ప్రాంతాలు నీట మునిగిన సంగతి తెలిసిందే. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే జలదిగ్బంధంలో ఉన్న ప్యాట్నీ సింధీ కాలనీలో బోట్ల సాయంతో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. కంటోన్మెంట్ సిబ్బంది మోటార్ల సహాయంతో నీళ్లను తొలగిస్తున్నారు. నాలా రిటైనింగ్ వాల్ కట్టకపోవడంతోనే ఇళ్లలోకి వర్షపు నీరు చేరినట్లు స్థానికులు చెబుతున్నారు.

సంపాదకీయం

# నాటో మొరటు భాష!

ఆర్నెల్లు సావాసం చేస్తే వారు వీరవుతారంటారు. కానీ ఆర్నెల్ల నిరీక్షణ తర్వాత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో కొద్దో గొప్పో సయోధ్య కుదిరేసరికి నాటో కూటమి ఆయన లక్షణాలు పుణికి పుచ్చుకున్నట్టు కనబడుతోంది. రష్యాతో వాణిజ్యం సాగిస్తే వంద శాతం సుంకాలు విధిస్తామని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రూట్ భారత్, చైనా, బ్రెజిల్ దేశాలకు చేసిన హెచ్చరిక దీన్నే చాటు తోంది. ట్రంప్‌తో నాలుగు రోజులక్రితం భేటీ అయ్యేవరకూ తన భవిష్యత్తు ఏమవుతుందోనన్న బెంగతో నాటో దిగాలుగా, అయోమయంగా వుంది. ఎందుకంటే నాటో ఖర్చులో సింహభాగం అమెరికాదే. అది తప్పుకున్న మరుక్షణం సంస్థ కుప్పకూలుతుంది. ట్రంప్ ప్రసన్న వదనంతో పలక రించేసరికి పులకరించి తన స్థాయి ఏమిటన్నది నాటో మరిచిందని రూట్ మాటలు చెబుతున్నాయి. ఈ మూడు దేశాలూ యుద్ధం వద్దని రష్యాకు నచ్చజెప్పాలట. లేనట్టయితే ఆ పర్యవసానాలు ఈ దేశాలూ ఎదుర్కొనాల్సి వస్తుందట. ఇంకా వలస పాలన మాటున దోపిడీ సాగించిన నాటి రోజులే వున్నాయని రూట్ భ్రమపడుతున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని ఎవరూ సమర్థించరు. అలాగే గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం, ఇటీవల ఆ దేశమే ఇరాన్‌పై చేసిన దాడి, దానికి వత్తాసుగా అమెరికా సాగించిన దాడులు అంగీకరించరు. నాటో దన్నుతో ఉక్రె యిన్ కావాలని రష్యాతో గిల్లికజ్జాలకు దిగిన వైనం అందరికీ తెలుసు. తమ చేతికి మట్టి అంటకుండా రష్యాను దెబ్బతీసి, దాన్ని సర్వనాశనం చేయగలమన్న భ్రమలో యూరప్ దేశాలు ఉక్రె యిన్‌ను ఉసిగొల్పాయి. కానీ మూడేళ్లయినా ఆ యుద్ధం ఆగకపోవటంతో యూరప్ దేశాలకు దిక్కు తోచటం లేదు. ఆ నిరాశా నిస్పృహల పర్యవసానంగానే నాటో కూటమి అతిగా మాట్లాడుతోంది. అటువంటి బెదిరింపులకు దిగేందుకు తనకున్న అర్హతేమిటో నాటో గమనించుకోలేదు. 1949లో ఆవిర్భావం మొదలుకొని దాని చరిత్రంతా దురాక్రమణలు, యుద్ధాలే. నిక్షేపంగా వున్న లిబియాపై చమురు, సహజవాయు నిక్షేపాల్ని కొల్లగొట్టడానికి దండెత్తి, రసాయన ఆయుధాలున్నా యంటూ ఆరోపించి, పాలకుడు గడాఫీని దారికి తెచ్చుకుని, ఆయన నిరాయుధుడు కాగానే సాయుధ ముఠాలను ఎగతోసింది నాటోయే. ఆ ముఠాలతో ఆయన్ను అత్యంత అమానుషంగా హత్య చేయించింది కూడా నాటోయే. 2011 మొదలుకొని ఇప్పటివరకూ ఆ దేశం అంతర్యుద్ధంతో సతమతమవుతోంది. బోస్నియా, హెర్జ్‌గోవినా, కొసావో, అఫ్గాన్, ఇరాక్, సోమాలియా తదితర చోట్ల అమెరికాతో కలిసి, విడిగా నాటో సృష్టించిన కల్లోలం సామాన్యమైంది కాదు. ఈ యుద్ధాల్లో లక్షలాది మంది పౌరులు మరణించారు. రష్యా%-%ఉక్రెయిన్ లడాయిలోఉక్రెయిన్‌కు సైనిక, ఆర్థిక సాయాన్నందిస్తూ ఈ యుద్ధం ఆరకుండా కాపాడుతున్నది కూడా నాటోయే. అలాంటి సంస్థ ఏ అర్హతతో మననూ, వేరే దేశాలనూ బెదిరిస్తుంది? నాటో అనేది పుట్టుకనుంచీ అమెరికా కోసం, దాని ప్రయోజనాల పరిరక్షణ కోసం పనిచేస్తున్న పెద్ద పోలీస్. ఒక సైనిక కూటమిగా వుంటూ ప్రపంచ దేశాలపై ఆంక్షలు విధించటం సాధ్యమనే నాటో అనుకుంటున్నదా? ఆ పని యూరప్ దేశాలది. కానీ వాటికి హెచ్చరించటం సంగతలా వుంచి అడిగే ధైర్యం కూడా లేదు. ఒకనాడు సంపన్న రాజ్యాలుగా చలామణి అయిన యూరప్ దేశాలు ఇప్పుడు ఉత్పాదకతను పెంచటం ఎలాగో... అరకొర ఆర్థిక వ్యవస్థలతో ప్రజానీకంలో పెరుగుతున్న అసంతృప్తిని చల్లార్చటం ఎలాగో అర్థంకాక తలలు పట్టుకుంటున్నాయి. ఈ దేశాలతో కూడిన నాటో మాత్రం పెద్ద మాటలు మాట్లాడుతోంది. ఇన్నేళ్ల అమెరికా సాహచర్యంతో ఇష్టాను సారం బడుగు దేశాలపై బలప్రయోగం చేయటం అలవాటైన నాటోకు ఈ ప్రపంచంలో ఐక్యరాజ్య సమితి, భద్రతామండలి వంటి అంతర్జాతీయ వేదికలున్నాయని కూడా గుర్తున్నట్టు లేదు. ఆంక్ష లైనా, విధినిషేధాలైనా వాటిద్వారా అమలు కావాలి. అదనంగా ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) వంటివి వున్నాయి. రష్యాతో వ్యాపారం చేయాలో లేదో అమెరికా, యూరప్‌సొంతంగా నిర్ణయించుకోవచ్చు. అందులో ఎవరూ జోక్యం చేసుకోలేరు. కానీ మేమే కాదు... ఎవరూ వ్యాపారం చేయకూడదంటే చెల్లదు. తన ఇంధన అవసరాలేమిటో, దాన్ని నెరవేర్చుకోవటానికి అనుసరించాల్సిన వ్యూహమేమిటో భారత్ ఆలోచించుకుంటుంది. రష్యాపై అమెరికా ఆంక్షలు విధించినా మన దేశం బేఖాతరుచేసింది. రష్యా చవగ్గా అమ్మజూపిన ముడి చమురు, సహజ వాయువు కొనుగోలు చేసింది.క్రితంతో పోలిస్తే 2023లో రష్యా నుంచి చమురు, సహజవాయు దిగుమతులు 1,500 శాతం పెరగటానికి ఇదే కారణం. చైనా, బ్రెజిల్ కూడా ఈ దోవనే వెళ్లాయి. రష్యాను ఏకాకిని చేయాలన్న పాశ్చాత్య ప్రపంచం కలల్ని బద్దలుకొట్టాయి. మన విదేశాంగ శాఖ నాటో ద్వంద్వ ప్రమాణాలను సరిగానే ఎత్తిచూపింది. ప్రజల ఇంధనావసరాలు మినహా తమకేదీ ప్రాముఖ్యంగల అంశం కాదని జవాబిచ్చింది. ఒకప్పుడు 27 దేశాల నుంచి ముడి చమురు కొనుగోలు చేసిన మన దేశం, ఇప్పుడు 40 దేశాలనుంచి కొంటున్నది. రష్యాపై తీసుకొచ్చిన అభిశంసనపై ఓటింగ్ జరిగినప్పుడల్లా ఐక్యరాజ్యసమితిలో మన దేశం గైర్హాజరైంది. అదే సమయంలో యుద్ధాన్ని విరమించాలని రష్యా అధినేత పుతిన్‌కు నచ్చజెప్పింది. అదే సలహా ఉక్రెయిన్‌కు కూడా ఇచ్చింది. ఇవి తెలియకుండా ఇష్టానుసారం మాట్లాడటం, హెచ్చరికలు జారీ చేయటం తగదని నాటో గుర్తించాలి. తెలిసీ తెలియ కుండా తగుదునమ్మా అని జోక్యం చేసుకుంటే వున్న పరువు కాస్తా పోతుందని గుర్తెరగాలి.


# గ్రామ పంచాయతీ వ్యవస్థ గాడిన పడేనా




తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అత్యంత కీలకమైన మన గ్రామ పంచాయతీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కర్ణుడి చావుకి అనేక కారణాలు అన్నట్లు దానికి అనేక కారణాలు ఉన్నాయి. 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ యాక్ట్ (టీపీఆర్ఏ) రూపకల్పన చేసుకున్నాం. ఈ చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 12,791 గ్రామ పంచాయతీలు కొత్తగా ఏర్పడ్డ పంచాయతీలతో సహా, 634 మండల పరిషత్‌లు, 31 జిల్లా పరిషత్తులకు ఎన్నికలు జరుపుకున్నాం. ఇక స్థానిక సంస్థల అభివృద్ధి మూడు పువ్వులు ఆరు కాయలుగా జరుగుతుందని భావించాం.

కొత్తగా ఎన్నికైన సర్పంచులు కూడా పనులు చేయడంలో ఉత్సాహం చూపించారు. ఒక రకంగా మొదటి రెండు సంవత్సరాల కాలంలో అటు కేంద్రం విడుదల చేసే నిధులు, ఇటు రాష్ట్రం ఇవ్వాల్సిన గ్రాంట్లు సకాలంలో రావడంతో తెలంగాణలోని గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న భూములను వినియోగంలోకి తెచ్చారు. ప్రతి గ్రామ పంచాయతీలో వైకుంఠ ధామం, క్రీడా ప్రాంగణం, డంపింగ్ యార్డ్, పంచాయతీ భవనాలు, రైతు వేదికలు నిర్మాణం చేశారు. ప్రతి పంచాయతీ ఒక వాహనం కొనుగోలు చేయటంతో పాటు గ్రామ పారిశు ధ్య నిర్వహణకు గాను స్వల్పవేతనాలపై సిబ్బందిని నియమించింది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శిని నియమించింది. పంచాయతీ స్థాయిని బట్టి వాహనాన్ని, పారిశుధ్య సిబ్బందిని నియమించారు. ఈ వ్యవహారం, హడావిడి చూసిన సర్పంచ్‌లు నిధులు సకాలంలో అందకపోయినా అప్పులు తెచ్చి ఉరుకులు పరుగులపై పనులు చేయించారు. మరికొందరైతే మరోసారి మనమే ఎన్నిక కాలేమా! అన్న ధీమాతో ముందస్తు ఖర్చు పెట్టారు. వరుసగా రెండేళ్లు కేంద్రం 80శాతం, రాష్ట్రం 20శాతం నిధులతో పంచాయతీ పాలన పైలాపచ్చీసులా నడిచింది. ఇక రెండేళ్ల తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు చెడటంతో కేంద్రం నిధులు ఆలస్యంగా రావడం, రాష్ట్రం ఆ నిధులు దారి మళ్లించుకోవడం మూలంగా గ్రామపంచాయతీ పరిపాలన క్రమంగా అస్తవ్యస్తం అయ్యింది. నిధుల కొరత శాపంగా మారింది. పంచాయతీలకు రావాల్సిన 13వ ఆర్థిక సంఘం నిధులు, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన నిధులు (పీఎంజీఎస్‌వై), రూరల్ కమ్యూనిటీ ప్రోగ్రాం (ఆర్‌సీపీ) నిధులు అందకపోవడంతో పెద్ద పంచాయతీ అయితే రూ.30 లక్షలు, చిన్న పంచాయతీ అయితే రూ.10 లక్షల వరకు బకాయిలు రావాల్సి ఉంది. పంచాయతీ నిధులు దారి మళ్లటం, కేంద్రం వాటా రాకపోవడంతో అప్పుల పాలైన కొందరు సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు చూశాం. మూడేళ్ల కాలంగా తాము ఖర్చు చేసిన నిధుల కోసం ఎదురు చూస్తున్న సర్పంచ్‌ల భవితవ్యం అగమ్య గోచరంగా ఉంది. గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలం 28 ఫిబ్రవరి 2024 నాటికి ముగిసింది. అంతకుముందు బీఆర్ఎస్ పరిపాలనలో రెండేళ్లు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడాదిన్నరగా సర్పంచ్‌లు అధికారుల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా ఒక్క పైసా బకాయిలు రాలలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత కూడా ఏడాదిన్నర కాలంగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వలన కేంద్రం నుంచి రావాల్సిన నిధులు విడుదల కావడం లేదు. ఎన్నికలు వివిధ కారణాలతో వాయిదా పడుతూ వచ్చాయి. ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధి పద్దు క్రింద రూ.31,426 కోట్లు కేటాయించింది. ఇటీవలే పంచాయతీరాజ్ శాఖా మంత్రి ధనసరి సీతక్క 'పల్లెప్రగతి' పథకం కింద రూ. పదివేల కోట్లు గ్రామ పంచాయతీలకు విడుదల చేశారు. వీటిలో మాజీ సర్పంచ్‌ల బిల్లులు ఏ మేరకు చెల్లిస్తారో లేదో తెలియదు. కానీ, మళ్లీ తెలంగాణ కేబినెట్ ప్రకటనతో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం వచ్చేసింది. అధికారులు బీసీలతో సహా రిజర్వేషన్ల తంతు పూర్తి చేస్తే, ఇక ఎన్నికల నిర్వహణ జరిగి, స్థానిక సంస్థలు బలపడతాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు వివాదాస్పదం అవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో 'పీసా' చట్టం అమలు పరచకుండా అభయారణ్యం పేరుతో, నేషనల్ పార్క్ పేరుతో జీఓ 49 ప్రకారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 349 గ్రామాలను వాటి పరిధిలోకి తెస్తూ ప్రకటన చేయటం పట్ల అక్కడి గిరిజనుల నుంచి నిరసన వ్యక్తం అవుతున్నది. గత ప్రభుత్వ కాలంలోనే ఈ జీఓకు అంకురా ర్పణ జరిగినప్పటికీ, ఇప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణలో అమలు జరుపుతున్నాయని గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఇక గ్రామ పంచాయతీల్లో పర్యావరణ పరిరక్షణ, గ్రామ పారిశుధ్య కార్యక్రమం నిర్వర్తించడం కోసం 'కార్బన హక్కులు' పేరుతో 'ఎకోలాజికల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్' అనే కేవలం లక్ష రూపాయల ఆర్థిక వనరు కలిగిన స్వచ్ఛంద సంస్థకు పంచాయతీ భూములను లీజు పేరుతో ఇవ్వాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఈ ఆరోపణ నిజమే అయితే ఇది ఎంతమాత్రం అనుసరణీయం కాదు. గ్రామ పంచాయతీలలో స్వచ్ఛంద సంస్థల ప్రవేశం అంటే స్థానిక అధికార వికేంద్రీకరణలో ప్రభుత్వాలు వేలు పెట్టినట్టే. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇట్లాంటి వ్యవహారాలలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. అంతేగాక, గత పరిపాలనా కాలంలో సర్పంచ్‌లకు చెల్లించాల్సిన నిధుల విషయంలో ప్రస్తుత పాలకులు పెద్ద మనసుతో ఆలోచన చేయాలి. అయితే మూడేళ్లుగా అస్తవ్యస్తంగా మారిన గ్రామ పంచాయతీ వ్యవస్థను గానీ, మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను గానీ దారికి తేవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉంది. వచ్చే ఎన్నికలతోనైనా పంచాయతీరాజ్ వ్యవస్థ కుదుటపడాలని కోరుకుందాం.

# ఇకనైనా చైనా మారేనా?



గల్వాన్ లోయలో భారత, చైనాల మధ్య ఘర్షణలు జరిగిన అయిదేళ్లకు మన విదేశాంగ మంత్రి జైశంకర్ చైనాలో అడుగుపెట్టారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) విదేశాంగ మంత్రుల సదస్సుకు హాజరైన సందర్భంగా ఆయన మంగళవారం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ను ఇతర దేశాల విదేశాంగమంత్రులతోపాటు కలవటమేకాక, చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌తో ముందు రోజు భేటీ అయ్యారు. చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీతో కూడా విడిగా భేటీ అయ్యారు. ఇరుగుపొరుగన్నాక సమస్యలు రావటం సహజం. అందునా చైనా వంటి దేశం పొరుగున వుంటే ఇవి మరింత క్లిష్టం కావటం, అవి ఘర్షణలుగా రూపాంతరం చెందటంలో ఆశ్చర్యం లేదు. సరిహద్దుల్లో ఎవరి భూభాగం ఎంతవరకూ వుందన్న అంశంలో మాత్రమే కాదు... పాకిస్తాన్‌తో మనకు సమస్య తలెత్తినప్పుడల్లా ఆ దేశాన్ని నెత్తిన పెట్టుకోవటం చైనాకు అలవాటైంది. ఉగ్రవాద దాడులకు కారణమైన సంస్థల్ని, ఉగ్రవాదుల్ని నిషేధ జాబితాలో చేర్చాలని భద్రతా మండలిలో కోరినప్పుడల్లా చైనా మోకాలడ్డుతోంది. ఇలాంటి సమస్యలెన్ని వున్నా సామర స్య వాతావరణంలో చర్చించుకుని పరిష్కరించుకోవటమే విజ్ఞత. అందుకే అయిదేళ్ల జాప్యం తర్వాతైనా ఈ పరిణామం చోటుచేసుకోవటం హర్షించదగ్గది. నిరుడు అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కలుసుకున్నారు. ఉభయ దేశాల సంబంధాలనూ మళ్లీ పూర్వ స్థితికి తీసుకెళ్లాలని ఆ సమావేశంలో నిర్ణయించు కున్నారు. అటు తర్వాత మధ్య మధ్యలో చైనా వ్యవహార శైలివల్ల ఇబ్బందులేర్పడినా ఇరు దేశాల మధ్య సంబంధాలూ ఎంతో కొంత మెరుగయ్యాయని చెప్పాలి. సరిహద్దుల్లోని డెమ్‌చోక్,డెస్పాంగ్ ప్రాంతాల్లో సైన్యాలను వెనక్కి పిలవాలని ఇరు దేశాలూ నిరుడు అక్టోబర్‌లో నిర్ణయించ టంతో పరిస్థితుల్లో గణనీయంగా మార్పు వచ్చింది. కానీ మొన్న ఏప్రిల్‌లో హఠాత్తుగా విద్యుత్ వాహనాల తయారీలో, ఏఐ సహా అధునాతన సాంకేతికతల్లో తోడ్పడే అత్యంత కీలక ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించింది. అంతర్జాతీయ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) ఒడంబడిక ప్రకారం ఇది సరైంది కాదని మన దేశం చెబుతూ వచ్చింది. ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడటానికి కూడా ఇలాంటి ఆంక్షలు ప్రతిబంధ కమవుతాయి. ఈ సంబంధాలు మెరుగుపడటం, అభివృద్ధి చెందటం అంత సులభంగా సాధ్య పడలేదని, జాగ్రత్తగా వ్యవహరించి దీన్ని సుస్థిరపరుచుకో వాల్సిన అవసరం వున్నదని చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్ అన్నట్టు అక్కడి మీడియా తెలిపింది. ఈ విషయంలో చైనా నిజంగా చిత్తశుద్ధి ప్రదర్శిస్తే, కీలక ఖనిజాల ఎగుమతులపై వున్న నిషేధాన్ని తొలగిస్తే ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడతాయి. ప్రపంచంలో రెండూ అతి పెద్ద మార్కెట్లు. కానీ వృథా వివాదాల కారణంగా వాటిని వినియోగించుకోలేని నిస్సహాయత రెండు దేశాలనూ ఆవరిస్తోంది. ఈ ఏడాది చివరిలో ఎస్‌సీఓ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు చైనాలో జరగబోతోంది. దానికి ప్రధాని నరేంద్ర మోదీ వెళ్తున్నారు. కనుక ఈలోగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత పెంచు కోవటానికి కృషి చేయాల్సి వుంది. కశ్మీర్‌లోని పెహల్గాంలో పాకిస్తాన్ నుంచి వచ్చిన ఉగ్రవాదులు దాడిచేయటం, అనంతరం 'ఆపరేషన్ సిందూర్'తో మన దేశం గట్టిగా జవాబీయటం వంటి పరిణామాల్లో చైనా, పాకిస్తాన్ వైపే నిలబడింది. ఇక దలైలామా వారసుడి నిర్ణయం తమ అంతర్గత వ్యవహారమంటూ చైనా వాదిస్తోంది. గత నెలలో బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లతో కలిసి చైనా త్రైపాక్షిక సమావేశం నిర్వహించటాన్ని కూడా సాధారణ విషయంగా పరిగణిం చటానికి వీల్లేదు. ఈ సమావేశానికి ప్రత్యేక ప్రాధాన్యతేమీ లేదని బంగ్లాదేశ్ చెప్పినా, పాకిస్తాన్ మాత్రం భవిష్యత్తు త్రైపాక్షిక సమావేశాలకు ఇది ఆరంభమని ప్రకటించింది. ఇదిగాక అమెరికాలో ట్రంప్ ఆగమనం తర్వాత ఆ దేశం బంగ్లాదేశ్ వ్యవహారాల్లో ఏ పాత్ర పోషిస్తుందనేది ఇంకా అస్పష్టంగా వుంది. చైనాకు వ్యతిరేకంగా ఇండో%-%పసిఫిక్ ప్రాంతంలో మనతో కలిసి కూటమి కట్టిన అమెరికా, దానిపై కూడా తన వైఖరేమిటని చెప్పటం లేదు. తన మనసులోని మాట చెప్పకుండా ఈ మధ్య జపాన్, ఆస్ట్రేలియాలతో జరిపిన సమావేశంలో తైవాన్ విషయంలో చైనా దూకుడు నిర్ణయం తీసుకుంటే మీ చర్యలెలావుంటాయంటూ ట్రంప్ ఆరా తీశా రు. అమెరికా ఏం చేస్తుందో, ఏ విషయంలో ఎలా వ్యవహ రిస్తుందో తెలియకుండా హామీ ఇవ్వటానికి రెండు దేశాలూ నిరాకరించాయి. ఆస్ట్రేలియా అయితే నేరుగానే అది తన సమస్య కాదన్నట్టు మాట్లాడింది. కనుక స్వీయ ప్రయోజనాల రీత్యా చైనా విషయంలో మనం కూడా ఆచితూచి అడుగేయక తప్పదు. అయితే మన భద్రత విషయంలో రాజీ పడాల్సిన పనిలేదు. ఎస్‌సీఓలో మంగళవారం మాట్లాడిన జైశంకర్ నిర్మొహమాటంగానే మన వైఖరేమిటో చెప్పారు. ఉగ్రవాదం, వేర్పాటు వాదం, తీవ్రవాదం అనే మూడు దుష్టశక్తులతో పోరాడాల్సి వుంటుందని ఆయన ప్రకటించారు. పెహల్గాం దాడి జమ్మూ కశ్మీర్ పర్యాటకాన్ని దెబ్బతీసేందుకు జరిగిన కుట్రని చెప్పటంతోపాటు ఎస్‌సీఓ తన ప్రకటిత లక్ష్యాలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. ఎస్‌సీఓకు నేతృత్వం వహిస్తూ దాని లక్ష్యాలకు భిన్నంగా పాకిస్తాన్‌కు మద్దతీయటం సరికాదని చైనా గుర్తించక తప్పదు. స్నేహ సంబంధాలుంటే వాటిని పెంపొందించుకోవటానికి ఇతరేతర మార్గాలున్నాయి. అంతేతప్ప పాక్ తప్పులన్నిటినీ భుజాన మోసుకెళ్లటం తన ఎదుగుదలకు కూడా చేటు తెస్తుందని చైనా గుర్తించాలి.

# విద్యార్థులు విద్యాబుద్ధులతో,ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటు అమ్మవారికి బోనాలు

**నాంపల్లి,హైద్రాబాద్,జూలై19(సూర్యరేఖ)** ఆషాఢ మాస బోనాలను పురస్కరించుకుని తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా జియాగూడ డివిజన్ ప్రాంతంలో శ్రీశ్లోక ద స్కూల్ ఉన్నత పాఠశాలలో యందు శనివారం పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఆమీత్ చరన్ పర్యవేక్షణలో బోనాల పర్వదిన సంభరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్,ప్రిన్సిపల్ నాగేశ్వర్ రావు పాల్గొని అమ్మవారి బోనాలకు పూజలు చేసి వేడుకల ఉత్సవాలను ప్రారంభించారు.విద్యార్థినిలు బొనమెత్తగా,విద్యార్థులు పోతురాజుల వేష దరణలతో అఃభావాలతో విన్యాసాలు చేస్తూ ఆటపాటలతో నల్ల పోచమ్మ ఆలయానికి చేరుకుని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా డైరెక్టర్,ప్రిన్సిపల్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ...విద్యార్థులు




విద్యాబుద్ధులతో,ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటు అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రత్నేష్ జైస్వాల్ యం.తిరుమల్ రావు, బి.అన్వేష్, జి.జయ కోఆర్డినేటర్ మాలతి తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

**రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య.**

**కామారెడ్డి,జూలై19(సూర్యరేఖ)** స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ,ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని,ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ,వారి జీవన ప్రమాణాలను మెరుగు పర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ఎం.రమేష్,సంకెపల్లి సుధీర్ రెడ్డి,లతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి.వినయ్ కృష్ణారెడ్డి,ఆశిష్ సంగ్వాన్, లు ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. మున్సిపల్ పట్టణాలు,గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం,తాగునీటి సరఫరా, వీధి దీపాలు తడి,పొడి చెత్త సేకరణ,పచ్చదనం పెంపు,పన్ను వసూళ్లు,స్వయం ఉపాధి పథకాల అమలు,ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు,గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం,ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా విడుదల అయిన నిధులు,వాటి వెచ్చింపు వివరాలను గణాంకాల ద్వారా వెల్లడించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ. గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు




చేశారు.దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక,ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు.ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని అన్నారు.చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు.ఆర్థిక అసమానతలు సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి మానవ సంపద,వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు,ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు.అన్ని గ్రామ పంచాయతీలు,మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా,పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు.కొత్త గ్రామ పంచాయతీలుగా మారిన తండాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ ను వినియోగిస్తే కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు. ప్రయోగాత్మకంగా చిన్న గ్రామ పంచాయతీలలో సోలార్ విద్యుత్ విధానాన్ని అమలు చేస్తూ,క్రమంగా అన్ని స్థానిక సంస్థలకు విస్తరిస్తూ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను ఆదర్శంగా నిలపాలని చైర్మన్ సూచించారు. అదేవిధంగా నిధుల కోసం పూర్తిగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఆధారపడకుండా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని తెలికారు.పన్ను వసూళు ,,ప్రకటనలపై వచ్చే రాబడి,వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు,ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు.స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై అధికారుల నుండి సలహాలు స్వీకరించారు.వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు.సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,చందర్ నాయక్ నిజామాబాద్ ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,డీపీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు జెడ్పీ సీఈఓలు,డీఎల్పీఓలు, ఎంపీడీఓలు ఎంపీఓలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా ఉమ్మడి జిల్లా సమీక్షకు హాజరైన రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి.వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్ నిజామాబాద్ సీ.పీ సాయి చైతన్య తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

# రక్తదానం చేసేవారికి క్యాన్సర్ వ్యాధి వచ్చే అవకాశం తక్కువ

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

**కామారెడ్డి,జూలై19(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి రవీన్ (7)కు ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఐవిఎఫ్ సేవాదళ్ నిజామాబాద్ జిల్లా చైర్మన్ సాయికృష్ణ సహకారంతో తెలంగాణ యూనివర్సిటీలో విధులు నిర్వహిస్తున్న బట్టు తిరుపతి రక్త దానం చేసి చిన్నారి ప్రాణాలను కాపాడడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ. రక్తదానం చేసే వారికి క్యాన్సర్ మరియు గుండె పోటు,కొలెస్ట్రాల్ సమస్యలు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని,రక్తదానం చేసే వారికి కొత్త రక్త కణాలు ఉత్పత్తి కావడం జరుగుతుందని వివరించారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడి కావడం జరిగిందని తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ సంవత్సరానికి మూడుసార్లు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని,ఒకప్పుడు రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడడం మాత్రమే అని నేటి పరిస్థితుల్లో రక్తదానం చేయడం అంటే మన ప్రాణాలను కాపాడుకోవడమే నే భావనను సమాజంలో తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు.రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాత బట్టు తిరుపతికి అభినందనలు తెలియజేశారు.



## తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాది యర్ర ప్రకాష్



**హైదరాబాద్,జూలై19(సూర్యరేఖ)**తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ రాజ్ భవన్ లో శనివారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా నల్లగొండకి చెందిన న్యాయవాది తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ యర్ర ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అనూప్ కుమార్ బుగిడికి ఘన సన్మానం..



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై19 (సూర్యరేఖ)** ఆషాడ మాస బోనాలను పురస్కరించుకుని కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయ అమ్మవారి బోనాల మహోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన స్వాగత వేదికపై గోల్కొండ కోటలో వెలసిన మహిమాన్విత జగదాంబ మహాంకాళీ ఎల్లమ్మ తల్లి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోంటేపూడి చంటిబాబు ఆలయ మర్యాదలతో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అనూప్ కుమార్ బుగిడిను ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అనూప్ కుమార్ బుగిడి మాట్లాడుతూ.. బోనాలను గొప్పగా జరిపేందుకు కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయ కమిటీ పాటుపడుతున్నదని,బోనాలను సమర్పించే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారాని,మహంకాళి అమ్మవారి దర్శనానికి లక్షలాది మంది భక్తులు రానున్నారని తెలిపారు.

## దేవర శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించిన ఆలయ చైర్మెన్ ఆనంద్ గుప్త..



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 19 (సూర్యరేఖ)** ఆషాడ మాస బోనాలను పురస్కరించుకుని భాగ్యనగరం బహద్దూర్ పురా ప్రాంతం ఉందాబజార్ లోని పైరాల ముత్యాలమ్మా ఆలయంలో ఆలయ చైర్మెన్ ఆనంద్ గుప్త ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజలలో భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ...ఈ అమ్మవారి జాతరలో అన్ని వర్గాల ప్రజలు మమేకమవుతారని,జాతరలో వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకుని వెళ్తారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాదాకిషన్ యాదవ్ నామ యాదగిరినేత,శ్రీకాంత్ సాగర్, వెంకటేష్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశ్రీ స్కూల్ లో ఘనంగా విద్యార్థులచే బోనాల జాతర..



**నాంపల్లి,హైద్రాబాద్, జూలై 19(సూర్యరేఖ)** ఆషాడ మాసంలో బోనాలను పురస్కరించుకుని జియాగూడ విద్యాశ్రీ స్కూల్ లో శనివారం ప్రిన్సిపాల్ సునీతా శ్యామ్ వెరా పర్యవేక్షణలో బోనాల జాతర వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పాఠశాల కరెస్పాండంట్ శ్యామ్ వెరా పాల్గొని పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థినులు,ఉపాధ్యాయినులు బోనాలను నెత్తిన ఎత్తుకోగా చిన్నరులు పోతురాజు వేశాధారణలతో సంస్కృతి సంప్రదాయాలతో నృత్యలు చేశారు. అనంతరం అమ్మవార్లకు బోనాలను సమర్పించారు.

# ఉప్పల్ భగాయత్‌లో అభివృద్ధి పనులకు రూ.28 కోట్ల నిధులు.!





**సమస్యలను సీఎం,మంత్రి దృష్టికి తీసుకెళ్లిన పరమేశ్వర్‌రెడ్డి**

**హెచ్ఎండీఏ అధికారులతో మంత్రి శ్రీధర్‌బాబు సమీక్ష**

**ఉప్పల్,జూలై19 (సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్‌లోని హెచ్ఎండీఏ లేఅవుట్‌కు మంచి రోజులు రానున్నాయి.త్వరలోనే లేఅవుట్‌లో సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనులను చేపట్టనున్నారు.హెచ్ఎండీఏ లేఅవుట్‌లో నెలకొన్న సమస్యలపై ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి పలుమార్లు సీఎం రేవంత్‌రెడ్డి,జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి శ్రీధర్‌బాబు,ల దృష్టికి తీసుకెళ్లారు.ఎట్టకేలకు రూ.28 కోట్ల నిధులు మంజూరు అయ్యేలా చేశారు.త్వరలోనే ఈ నిధులతో కావాల్సిన పనులను చేపట్టనున్నారు.

**ఇప్పటికే రూ.3.10 కోట్ల నిధులతో..**

ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్ లో ఖాళీ స్థలాల పరిరక్షణ కు ఇప్పటికే రూ.3.10 కోట్ల నిధులు మంజూరయ్యాయి.ఇదే కాకుండా మరో రూ.10 కోట్లతో మల్టీ లెవెల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించనున్నారు.ఈ రెండు రకాల పనులకు రూ.13.10 కోట్ల నిధులను పరమేశ్వర్ రెడ్డి,రజిత పరమేశ్వర్ రెడ్డి రాబట్టిన విషయం తెలిసిందే.



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో..**

**సీఎం రేవంత్‌రెడ్డి ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ** లేఅవుట్ లో అభివృద్ధి, సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు.అందులో భాగంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హెచ్ఎండీఏ అధికారులతో సచివాలయంలో శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.లేఅవుట్‌లో కల్పించాల్సిన సౌకర్యాలు చేపట్టాల్సిన పనుల గురించి చర్చించారు.లేఅవుట్‌లో రూ.28 కోట్లతో రహదారులు,డ్రైన్లు,ఇతర అభివృద్ధి పనులను చేపట్టే విధంగా కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేశారు. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ సమన్వయం తో ఈ పనులను చేపట్టాలని మంత్రి సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**కామారెడ్డి జిల్లా పరిషత్ చైర్మెన్ కమలం కైవసం చేసుకోవాలి..**

**బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు**




**కామారెడ్డి,జూలై 19(సూర్యరేఖ)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీజేపీ పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగా కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన శనివారం స్థానిక ఎన్నికలపై కార్యశాల నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి,కామారెడ్డి జిల్లా ఎన్నికల ప్రభారి ఆకుల విజయ జ్యోతి ప్రజ్వలన చేశారు.గ్రామ స్థాయిలో బీజేపీ పార్టీకి మద్దతును మరింత పెంచేందుకు ఏ విధంగా కార్యాచరణ ఉండాలి,ప్రజలకు పార్టీ సిద్ధాంతాలను,అభివృద్ధి కార్యక్రమాలను ఎలా చేరవేయాలి అనే అంశాల పై ఆకుల విజయ జ్యోతి మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పార్టీ గెలుపుకు కృషి చేయాలని,కామారెడ్డి జిల్లా పరిషత్ చైర్మెన్ కమలం కైవసం చేసుకోవాలనీ సూచించారు. ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించి ఎమ్మెల్యే రమణారెడ్డి గెలిపించిన చరిత్ర కామారెడ్డి ప్రజలది అని గుర్తు చేశారు.ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ పోటీకి సిద్ధంగా ఉందని అన్నారు.కార్యకర్తల ఎన్నికలు జరుగుతున్నందున పోటీ చేయని నాయకులు, కార్యకర్తలు ముందుండి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్ మాజీ ఎమ్మెల్యే అరుణతార,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మరెడ్డి,రంజిత్ మోహన్,పైలా కృష్ణ రెడ్డి,మర్రి,రామ్ రెడ్డి,పైడి ఎల్లారెడ్డి,బీజేపీ జిల్లాప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,రవీందర్ రావు, విపుల్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనివాస్,తో పాటు బీజేపీ మండల పట్టణ అధ్యక్షులు పాల్గొన్నారు.


# చండీయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,జులై19 (సూర్యరేఖ)** మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ లోని సబ్ స్టేషన్ ఆవరణలోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చండీయాగంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ జెరి పోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,లతో కలిసి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదానం ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు, ముత్యం వెంకన్న గౌడ్,నవీన్ గౌడ్,బీజేపీ డివిజన్ అధ్యకులు రాంప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్న ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,జూలై 19 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో ఆదివారం తన పుట్టినరోజు సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరుణ్ పటేల్,ను శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.రాబోయే రోజులలో యువజన కాంగ్రెస్ నాయకులకు ఉన్నత పదవులు అధిరోహించేలా తన వంతు సహాయ సహకారాలు ఇస్తానని హామీ ఇచ్చారు.తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రికి అరుణ్ పటేల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెండు సంస్థలతో వరి పరిశోధన సంస్థ ట్రాన్స్ఫర్ ఒప్పందం కుదుర్చుకుంది..



**రాజేంద్రనగర్,జూలై 19 (సూర్యరేఖ)** వరిలో విశిష్ట జన్యుతో కూడిన బ్రీడింగ్ ప్రధాన సంస్థలతో ఒప్పందం కుదురుచడం అభినందనీయమని వరి పరిశోధన కేంద్రం డైరెక్ట్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ సుందరం అన్నారు. శనివారం రాజేంద్రనగర్ లోని వరి పరిశోధన సంస్థలోని శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.రాజేంద్రనగర్ లోని ఐసిఏఆర్–భారతీయ వరి పరిశోధన సంస్థ (ఐసిఎఆర్–ఐఐఆర్ఆర్) వివిధ చీడ పీడలను తట్టుకునే జన్యువులతో కూర్పు చేసిన విశిష్ట బ్రీడింగ్ లైన్లను రెండు విత్తన సంస్థలతో పంచుకోవడానికి మెటీరియల్ ట్రాన్స్ఫర్ ఒప్పందం (ఎంటిఏ) కుదుర్చుకుంది.ఐసిఏఆర్–ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ మీనాక్షి సుందరం,కావేరీ సీడ్ కంపెనీ లిమిటెడ్,ఎల్డొరాడో అగ్రిటెక్ లిమిటెడ్ విత్తన సంస్థలతో ఎంటిఏపై సంతకం చేసారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్వీ సాయి ప్రసాద్,డాక్టర్ సి.కన్నన్,డాక్టర్ జ్యోతి బద్రి,డి.కళ్యాణి కులకర్ణి పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,జూలై19 (సూర్యరేఖ)**బోనాలు తెలంగాణ సంస్కృతిలో భాగం,ఆ ఆదిపరాశక్తి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరిపై ఉండాలని,భక్తి శ్రద్ధలతో అమ్మవారి బోనాలు సమర్పించనున్న సందర్భంగా ఉప్పల్ నియోజవర్గ పరిధిలోని ప్రజలందరికీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధం..





**సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**

**బెల్లంపల్లి,జూలై19(సూర్యరేఖ)** సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికై మొదటిసారి వచ్చిన సందర్భంగా సిపిఐ మండల నాయకులు బెల్లంపల్లి పట్టణ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం బెల్లంపల్లి మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ... రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అదేవిధంగా గత నెల జూన్ 21,22వ తేదీన జరిగిన జిల్లా మహాసభలలో చేసిన తీర్మానాలను జిల్లా కార్యదర్శి వివరించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని పాలిటెక్నిక్ కాలేజీని అప్ గ్రేడ్ చేసి విద్యార్థులకు అన్ని కోర్సులను అందుబాటులోకి తేవాలని నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని,బస్ డిపో ఏర్పాటు చేయాలని,పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని నూతన బొగ్గు బావలను తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును వద్ద నిర్మించి జిల్లాకు తాగునీరు సాగునీరు అందించాలని కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సూచించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని,బెల్లంపల్లి నియోజకవర్గానికి గోదావరి నీరు సరఫరా చేసి ఇంటింటికి మంచినీరు ఇవ్వాలి, అసెంబ్లీ తీర్మానం ప్రకారం స్థానిక సంస్థలలో బిసి సమాజానికి 42 శాతం సీట్లు విధిగా అన్ని పార్టీలు కేటాయిస్తూ సంబంధిత జీవోను తీసుకురావాలి తెలిపారు. బెల్లంపల్లి రూరల్ లోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ మంచినీరును ప్రతిరోజు ఇంటింటికి అందించాలి ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచు తూ అందరికీ పని కల్పించాలి,ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం,మండల కార్యవర్గ సభ్యులు గోమాస గంగారాం,సహదేవ్‌రావు బుడిమే వెంకటేష్,కందుల సుదర్శన్,మేకల తిరుపతి కళాని భూమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలకు దేవాలయాలు సర్వం సిద్ధం







**రంగు రంగుల పూలు,విద్యుత్ దీపాలతో ముస్తాబు.**

**ఆలయాల వద్ద ఏర్పాట్లు పూర్తి..**

**రాజేంద్రనగర్,జూలై19(సూర్యరేఖ)** భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలను సమర్పించి తమ మొక్కులను తీర్చుకునేందుకు భక్తులు సిద్ధమయ్యారు. ఈ నెల 20వ తేదీ ఆదివారం ఆషాఢ బోనాలను నిర్వహించనున్న నేపథ్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అమ్మవారి ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలు పూలు మామిడి ఆకులు,వేప కొమ్మలతో శోభాయమానంగా అలంకరించారు. సర్కిల్ పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో ఆలయాల పరిసరాలను శుభ్రం చేశారు. దేవాలయాల వద్ద ప్యాచ్‌వర్క్ పనులను సైతం నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచే అమ్మవారికి బోనాలను సమర్పించే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయాల నిర్వాహకులు పూర్తి ఏర్పాట్లు చేశారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో దేవాలయాల వద్ద విద్యుత్ దీపాలను అమర్చారు. ఆలయాల్లో భక్తుల కోసం ఉత్సవ కమిటీలు ఏర్పాట్లను పర్యవేక్షించి భారీ ఎత్తున నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజాము నుంచే మొక్కులు చెల్లించుకునేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో రానుండడంతో ఆ మేరకు ఆలయాల వద్ద సౌకర్యాలు కల్పించారు. బోనాలు తీసుకువచ్చే మహిళలు,అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, ఆలయ నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు.

**భారీ బందోబస్తు ఏర్పాటు :**


బోనాల ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ నిర్వాహకులతోపాటు భక్తులందరూ పోలీసుల సూచనలు,జాగ్రత్తలు పాటించాలని,ప్రతి ఆలయం వద్ద ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని పోలీస్ అధికారులు తెలిపారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**ఉప్పల్,జూలై19 (సూర్యరేఖ)** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నాచారంలోని చాలా ప్రాంతాలు జలమయమయ్యాయి. దాదాపు అన్ని ప్రాంతాల్లో కూడా వాన తగ్గిన కాసేపట్లో నీళ్లు వెళ్లిపోయాయి. జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద అలాగే వీరారెడ్డినగర్ కాలనీ రెండు ప్రాంతాల్లో మాత్రం సమస్య ఉండడంతో వర్షపు నీరు చాలా సేపు వరకు నిలిచి ఉండడం జరిగింది. ఇదే విషయమై అధికారులతో కార్పోరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శనివారం ముంపుప్రాంతాలను పర్యటించడం జరిగింది. ప్రధానంగా భవానినగర్ రోడ్డుపై నాచారం పెద్దనాలపై నిర్మించిన వంతెన నిండుకుండల ప్రవహించింది. తార్నాక నుండి పెద్ద ఎత్తున వర్షపు నీరు భవాని నగర్ గుండా వచ్చి ఈనాలాలోకి చేరుతుంది. కొత్తగా నిర్మించిన వంతెన వల్ల కాస్త ఇబ్బంది జరిగింది. అధికారులతో ఈ సమస్య పునరావృతం కాకుండా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. అలాగే వీరారెడ్డినగర్ కాలనీలో కొత్తగా నిర్మించిన వర్షపునీటి డ్రైన్ పూర్తిగా పూడిక చేరడంతో వర్షపు నీరు చాలా సేపు వరకు వెళ్లలేదు. కావున తక్షణమే పూడిక తీత పనులు చేపట్టాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ వినీత్,వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్,బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్నగౌడ్, మోహన్ రెడ్డి,యాకి శివ, తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ మాజీ ఎంపీటీసీ సింగని రమేష్ ని పరమర్శించిన మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి



**జగిత్యాల్,జూలై19 (సూర్యరేఖ)** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణంలో మాజీ ఎంపీటీసీ సింగని రమేష్ మనుమడు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరమర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజరెడ్డి,సీనియర్ నాయకులు బాపురపు నర్సయ్య,రాకేష్ నాయక్,మహమ్మద్ షకీర్, మున్ను,రమేష్,రాజరెడ్డి,దివాకర్ రెడ్డి,సాయి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## రాంజీ గోండ్ ఆశ్రమానికి అండగా నిలిచిన సింగరేణి సంస్థ..



**మందమర్రి,జులై19(సూర్యరేఖ)** బెల్లంపల్లిలోని రాంజీ గోండ్ ఆశ్రమానికి రూ.3,73,300 చెక్కును సింగరేణి సంస్థ తరపున మందమర్రి ఏరియా జిఎం.దేవేందర్ అందజేశారు. ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఏరియా సి.ఎస్.ఆర్ నిధుల నుండి బెల్లంపల్లిలోని రాంజి గోండ్ విద్యార్థి నిలయ కమిటీ సభ్యులకు మూడు లక్షల డెబ్బై మూడువేల మూడు వందల రూపాయల చెక్కును ఏరియ జనరల్ మేనేజర్ జిదేవేందర్ అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ...విద్యార్థులకు మంచి చదువుతో పాటు ఆరోగ్యం,నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని నిర్వాహకులను కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ విద్యా నిలయాన్ని స్థాపించి అనాథ పిల్లలను చేరదీసి ఇంత మంచి విద్యను అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు. అలాగే సింగరేణి సంస్థ తరపున సహకారం ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియ పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ. సత్యనారాయణ, సేవ కమ్యూనికేషన్ సెల్ కోఆర్డ్నేటింగ్ అధికారి, ఏటీబి సెల్ ఇన్చార్జ్,సీనియర్ పిఓ రాంజీ గోండ్ ఆశ్రమ నిర్వాహకులు విద్యాసాగర్ (గౌరవ అధ్యక్షులు),కాసర్ల తిరుపతి (సెక్రటరీ),సూరం లక్ష్మీనారాయణ (ట్రెజరర్)తదితరులు పాల్గొన్నారు.

## కాసిపేట గురుకులంలో ఘనంగా బోనాల పండుగ..







బెల్లంపల్లి,జూలై19(సూర్యరేఖ) బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట గురుకుల పాఠశాల,కళాశాలలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోతురాజుల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. డప్పు చప్పుల్లతో బోనాలను అంగరంగ వైభవంగా తీసుకొని ఊరేగింపుగా అమ్మవారి వద్దకు వెళ్లారు. ప్రిన్సిపాల్ ఊటూరి సంతోష్ కుమార్ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాలను జరుపుకోవడం మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య పాఠశాలలో బోనాల సంబరాలు







**మందమర్రి,జులై19(సూర్యరేఖ)**పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో శనివారం తెలంగాణ బోనాల పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో ఉపాధ్యాయునిలు విద్యార్థినులు బోనాలు ఎత్తుకోగా,విద్యార్థులు పోతరాజుల వేషధారణ విన్యాసాలతో జయశంకర్ చౌరస్తా వరకు బాజా భజంత్రీలతో చేపట్టిన ర్యాలీ చూపరులను ఆకట్టుకుంది. అనంతరం పాఠశాల లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.రమేష్ మాట్లాడుతూ...ఆషాడ మాసంలో తెలంగాణ ప్రజలు గ్రామ దేవతలకు బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని తెలంగాణ ప్రజల ఉనికిని మన ఐక్యమత్యాన్ని బోనాల పండుగ తెలియజేస్తుందని అన్నారు. ఈ బోనాల విశిష్ఠతను, పండుగ ప్రాముఖ్యతను కనులకు కనిపించేటట్టుగా విద్యార్థినీ విద్యార్థులు వారి ప్రతిభను కనబరిచారన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల పై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఆ అమ్మ వారి కృపతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య,చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్,ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరా జులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నాగేశ్వరరావు సిబ్యాచ్ ఇంచార్జ్ లావణ్య,ప్రైమరీ,ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల సునీత,తిరుమల ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్లో వర్షాల నేథప్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటాం






**సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్**

**రాజేంద్రనగర్,జులై19(సూర్యరేఖ)**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ తెలిపారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డా వెంటనే మున్సిపల్ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ఆయన వివరించారు. శనివారం డీసీ రాజేంద్రనగర్ సర్కిల్లో వర్షాకాలంలో సిబ్బంది చేస్తున్న వేగవంతమైన సేవలను అభినందించారు. అందిన ఫిర్యాదులను 15 నిమిషాల్లోపు పరిష్కరించడానికి,పౌరులకు ఉత్తమ సేవలను అందించడానికి మాన్సూన్ హైడ్రా బృందం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ బృందం,యూబీడీ మేనేజర్తో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార మాట్లాడుతూ. స్థానికంగా వర్షాలు కురుస్తున్న




నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఈ మేరకు సిబ్బందికి అన్ని విధాలా సహకరిస్తామని వివరించారు.

**నిలిచిపోయిన నీటిని తొలగించిన సిబ్బంది..**

సర్కిల్ పరిధిలోని శాతంరాయి సర్వీస్ రోడ్డు ఎంసీ డోనాల్డ్స్ షాపులో నీటి స్తబ్దతను అధికారులు పరిశీలించారు. డీఆర్ఎఫ్ బృందం జీహెచ్ఎంసీ సిబ్బంది హాజరైన క్లియరింగ్ పనులు కొనసాగించారు. ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులోకి వస్తూ వరదనీటి సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు.

# జైన్ హైస్కూల్ విద్యార్థులు ఘనంగా అమ్మవారికి బోనాలు సమర్పణ






**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 19(సూర్యరేఖ)** ఆషాడ మాస బోనాలను పురస్కరించుకుని బేగంబజార్ యందలి 20ఏళ్ల పురాతన జైన్ హైస్కూల్ లో విద్యార్థులు బోనాల పర్వదినాలను పురస్కరించుకుని ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ జైన్ ఆదేశాలతో పాఠశాల స్కూల్ ఇంచార్జ్ స్వప్న పర్యవేక్షణలో విద్యార్థినులు బోనాలు నేత్తి ఏత్తుకుని నిర్వహించిన బోనాల వేడుకల్లో వైస్ ప్రిన్సిపాల్ సంజయ్ కుమార్ జైన్ అడుగు జాడల్లో అగడులో అడుగేస్తూ అమ్మవారికి భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ జైన్ మాట్లాడుతూ. అమ్మవారి చల్లని చూపుతో తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని వేడుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఈ కార్యక్రమంలో జైన్ హైస్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## షాపులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ వెంటనే చేయించుకోవాలి..

**మున్సిపల్ కమిషనర్ రమేష్**



**బెల్లంపల్లి,జులై19(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న వ్యాపార సంబంధిత షాపులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ వెంటనే చేపించుకోవాలని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రమేశ్ తెలిపారు. శనివారం పాలు షాపులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ రశీదులను అందజేశారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేపించని షాప్లకు జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు. మున్సిపల్ చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యాపారులు తమ తమ షాపుల ట్రేడ్ మార్క్ లైసెన్స్ వెంటనే పొంది,పట్టణ అభివృద్ధికి తోడు పడాలని ఈ సందర్భంగా వారు కోరారు

## అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్ల పత్రాల అందజేత..



**జగిత్యాల్,జూలై19(సూర్యరేఖ)** జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలంలోని మూటపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ప్రత్యేక అధికారి,పంచాయతీ కార్యదర్శి, కారోబార్,గ్రామపంచాయతీ సిబ్బంది,లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు పంపిణీ..

**వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటిమురళి**




**బెల్లంపల్లి,జూలై19(సూర్యరేఖ)** ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు అవసరమైన పెన్నులు,నోట్ బుక్స్, పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు కనీస అవసరలైన వస్తువులను అందించి వారి కళ్లలో ఆనందాన్ని నింపిన ఆదరించు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటిమురళి మాట్లాడుతూ...విద్యార్థుల తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద నిరుపేద విద్యార్థులకు సహకారం అందుంచుటకు సంస్థ పని చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటిమురళి,వరద రాబర్ట్,జాన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుంకర రమేష్,టీచర్ స్నేహలత, తదితరులు పాల్గున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు..



**నిజాంపేట,జూలై19(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం తెలంగాణ బోనాల పండుగ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే సాంప్రదాయ వస్త్రధారణతో పోతరాజుల నృత్య ప్రదర్శనల మధ్యబోనాల పండుగ వేడుకలను ఘనంగా చేపట్టారు. చిన్నారుల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోఉపాధ్యాయురాలు అరుణ మాట్లాడుతూ. ఆషాడ మాసంలో ప్రతి సంవత్సరం తెలంగాణ ప్రజలు గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ బోనాల పండుగ యొక్క ప్రాముఖ్యత చాటేందుకు విద్యార్థులచే బోనాల కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీనివాస్,శ్రీకాంత్ గౌడ్,శ్రీలత,బాల్ లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో అధికారుల విఫలం.!





**బోనాల ఉత్సవాలకు కనీస ఏర్పాట్లు చేయని వైనం**
**అధ్వాన్నంగా మారిన రోడ్లు,తెరిచి ఉన్న మ్యానుహోళ్లతో అవస్థలు**
**అధికారుల తీరుపై మండిపడుతున్న మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రజలు**

**రాజేంద్రనగర్,జులై19(సూర్య రేఖ) :** మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో సమస్యల పరిష్కారంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.పలు బస్తీల్లో అధికారుల నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు.డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలలో బోనాల పండుగ సందర్భంగా కనీసం రోడ్లను బాగు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నారని తెలుపుతున్నారు. నగరమంతా బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునే క్రమంలో డివిజన్‌లో మాత్రం సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయని,ఈ సమస్యల నడుమ పండుగను ఎలా నిర్వహించుకోవాలని ప్రశ్నిస్తున్నారు. మ్యానుహోళ్లు నోరు తెరచుకొని ఎదురు చూస్తున్నారన్నారు.కనీసం వాటిని రిపేర్ చేయడానికి సైతం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.కనీసం బోనాల పండుగ ఉందని తెలిసి కూడా స్ట్రీట్ లైట్లైనా రిపేరు చేయించలేని స్థితిలో స్థానిక ప్రజా ప్రతినిధులు మండిపడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా మంజీరా విద్యాలయంలో బోనాల పండుగ సంబరాలు





**రామాయంపేట,జూలై19(సూర్య రేఖ)** స్థానిక మంజీరా విద్యాలయంలో ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు.ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో బోనాల పండుగను నిర్వహించుకుంటాం.బోనాలు అమ్మవారిని పూజించే హిందువుల పండుగ హైదరాబాద్ సికింద్రాబాద్ తెలంగాణ ప్రాంతంలో జరుపుకునే పండగ బోనం అనగా భోజనం పదం యొక్క వికృతి.బోనం దేవికి సమర్పించే నైవేద్యం. పరమాన్నం పెరుగు బెల్లం ఉల్లిపాయలు,కళ్ళ,రాగి,మట్టి కుండలతో స్త్రీలు తమ తలపై పెట్టుకుని డప్పు చప్పులతో దేవి గుడికి వెళ్తారు.కుండలకు పసుపు కుంకుమలతో దీపాలతో,వేపాకు రెమ్మలతో చక్కగా అలంకరించి పైన దీపం నుంచి మైసమ్మ పోచమ్మ ఎల్లమ్మ పెద్దమ్మ అంకాలమ్మ పోలేరమ్మ మారెమ్మ,దేవీగుడికు వెళ్లి దేదీప్యమంగా అలంకరించి బోనాలను సమర్పించుకుంటారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాలను రాష్ట్ర పండుగగా నిర్వహించడం జరుగుతుంది. దుష్టశక్తులను పాల ద్రోలడానికి ఆలయ ప్రాంగణంలో బలిని కూడా ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది.మహిళలు బోనాలు ఎత్తుకున్నప్పుడు దేవి ఆవహిస్తుందనేది ఒక విశ్వాసము.పూనకం వచ్చి భవిష్యత్తు వానిని పలుకుతారనేది నమ్మకం.గోల్కొండ కోటలో మొదలై లష్కర్ బోనాలుగా పిలువబడే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయం బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం ఇలా ఊరూ వాడా తెలంగాణ ప్రాంతమంతా సంబరంగా ఉత్సాహంగా జరుపుకునేటటువంటి పండగ బోనాల పండుగ.ఇదే కాకుండా దేవి అమ్మవారి సోదరుడైన పోతరాజు బలశాలిగా ఒంటికి పసుపు నుదుట కుంకుమ నోట్లో నిమ్మకాయలు పలహారం బండి ముందు ఉండి భక్త సమూహానికి రక్షకుడిగా ఉంటాడు.ఈ విధంగా ప్రతి సంవత్సరం బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నాం. దీని వెనక అనేక సైన్స్ కారణాలు కూడా ఉన్నాయి.స్త్రీలు పసుపు ధరించడం వలన యాంటీబయటిక్ గా ఆషాడమాసం ఎక్కువగా అంటూ వ్యాధులు వర్షాకాలం కావడం వలన ఈగలు వ్యాధులు సోకేటటువంటి కాలం కావున మామిడి ఆకులు వేప కొమ్మల వలన యాంటీబయటిక్ గా ఉపయోగపడతాయి. ప్రతి పండుగ వెనుక సైన్స్ కూడా దాగి ఉంది.ఈ విధంగా మా పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. అందరూ బోనాలు ఎత్తుకొని దేవికి సమర్పించి కొంతమంది విద్యార్థులు పోతరాజుల వేషంలో వచ్చి పిల్లలందరినీ ఆకట్టుకొని నృత్యాలతో అందరినీ అలంకరించుకున్న అలంకరించారు. శ్రీకృతి రంగమెక్కి పిల్లలందరూ సరిగా చదువుకోవాలని కచ్చితంగా పదవ తరగతిలో మంజీరా విద్యార్థులే డిస్టిక్ ర్యాంకు సాధిస్తారని భవిష్యవాణి పలికింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి,వాసవి ప్రిన్సిపల్ సురేష్ అనిల్ శ్రీశైలం మౌనిక,మీనా శ్రీనిత తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే అంతే సంగతి..

**ఇండ్ల ముందుకు చేరుతున్నా వర్షపునీరు..**
**మురికి కాలువలు లేకపోవడంతో సమస్య..**

**రామాయంపేట,జూలై19(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో కొన్ని వార్డుల్లో మురికి కలవలేక కొద్దిపాటి వర్షం కురిసిన వర్షపు నీరు ఇండ్ల ముందు చేరడంతో పాటు రోడ్లపైకి చేరి నడవలేని పరిస్థితి దాపురించింది.అదే పరిస్థితి ప్రస్తుతం పాత పెట్రోల్ పంపు వెనక ఉన్న కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాలనీలో మురికి కాలువలు నిర్మించకపోవడం వల్ల ఇలా సమస్య వస్తుందని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాగే చుట్టుపక్కల చిన్నపాటి లోతట్టు ప్లాట్లు ఉన్న అందులో వర్షపు నీరు కుంటను తలపించే విధంగా చేరుతుంది.దీంతో కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు పట్టించుకుని




సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## వెంకటాపూర్ కె తండాలో కుళాయిలో కుళ్లు నీరు..



**నిజాంపేట,జూలై19(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకటాపూర్ కెతాండ గ్రామంలో కుళాయిలో కుళ్ళు నీరు వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గ్రామంలో ప్రజలకు ఇప్పటివరకు మిషన్ భగీరథ నీళ్లపై అవగాహన లేకపోవడంతో బోరు నీళ్లు తాగడం జరుగుతుంది.గ్రామంలో వాటర్ ట్యాంక్ లకు వెళ్లే పైపు లీక్ అవడంతో బురద నీళ్లు వస్తున్నాయని ఇకనైనా గ్రామపంచాయతీ అధికారులు లీకేజ్ అయిన పైపు పనులను పునరుద్ధరించాలని తండావాసులు కోరుతున్నారు. అలాగే గ్రామంలో గ్రామస్తులకు మిషన్ భగీరథ నీళ్లపై అవగాహన కల్పించి భగీరథ నీళ్లకు కృషి చేయాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..




**నిజాంపేట,జూలై19(సూర్యరేఖ)**సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంగా మారిందని తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం నస్కల్ గ్రామానికి చెందిన కమ్మరి రాములు,కి రూ.60 వేలు,బక్కన్న గారి దుబ్బాగౌడ్,కి రూ.60 వేలు రాజమణి,కి రూ.51 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందించారు.సీఎం రిలీఫ్ అండ్ చెక్కులకు సహకరించిన రేవంత్ రెడ్డికి,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్కన్న గారి లింగంగౌడ్,మెట్టు వెంకట్, సులేమాన్,తదితరులు పాల్గొన్నారు.

## పంజా విజయ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన హనుమంతరావు..



**నిజాంపేట,జూలై19(సూర్యరేఖ)** మండల మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ... బిజెపి పార్టీలో బీసీలకు అన్యాయం చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీలకు కేటాయించినందుకు పార్టీలో చేరామన్నారు.బిజెపి పార్టీలో బీసీలకు సరైన గుర్తింపు లేకపోవడం పోయిందని,బీసీలకు ఏమాత్రం న్యాయం చేయలేక పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో సీఎం రేవంత్ రెడ్డి, వచ్చిన మాటకు కట్టుబడి ఉందన్నారు.మెదక్ నియోజకవర్గ అభివృద్ధి మైనంపల్లి రోహిత్ రావు తోనే సాధ్యమవుతుందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు స్థితి తెలుసుకోండిలా..




**రాజేంద్రనగర్,జూలై19(సూర్యరేఖ)**ప్రభుత్వం తాజాగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్న విషయం విదితమే..ఇదే తరుణంలో కొత్త కార్డులు వాటిల్లో మార్పులు,చేర్పుల కోసం లబ్ధిదారులు మీ–సేవకు పరుగులు తీస్తున్నారు. వీటికి సంబంధించి దరఖాస్తులు ముమ్మరంగా వస్తున్నాయి. దరఖాస్తు ప్రక్రియ పూర్తయ్యాక కార్డు మంజూరయ్యిందో లేదోనని తెలుసుకోవాలంటే ప్రభుత్వం ప్రత్యేక వెబ్సైట్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది. లోకి వెళ్లి ఎఫ్ఎస్సీ రీసెర్చ్ ఓపెన్ చేసి,ఎఫ్ఎస్సీ అప్లికేషన్ జిల్లా ఎంచుకోవాలి.మీ సేవలో దరఖాస్తు చేసిన నంబరు నమోదు చేస్తే వివరాలు తెరపై కనిపిస్తాయి.కార్డు మంజూరైందా..లేదంటే ఏ స్థాయిలో పెండింగ్ ఉంది ఇట్టే తెలిసిపోతుంది.

# రక్త మైసమ్మ అమ్మవారికి తొట్టెల సమర్పించిన ఆరెల్ల జంగయ్య యాదవ్





**నాంపల్లి,హైద్రాబాద్,జూలై19 (సూర్యరేఖ)** లంగర్ హౌస్ డిఫెన్స్ కాలనీలో మహిమాన్విత రక్త మైసమ్మ అమ్మ వారికీ లంగర్ హౌస్ బస్తీ ముఖ్య సలహాదారులు ఆరెల్ల జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో పోతురాజుల విన్యాసాలతో భారీ జనసందోహంతో భయలెల్లిన తొట్టెలను ఆరెల్ల జంగయ్య యాదవ్ ధాత అమ్మవారికి భక్తి శ్రద్ధలతో సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జంగయ్య యాదవ్ మాట్లాడుతూ. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్త మైసమ్మ తల్లికి బోనాలను సమర్పించి,అమ్మవారిని దర్శించుకొని అమ్మతల్లి కృపాకటాక్షలకు పాత్రులైన ప్రజలు సుఖ సంతోషాలతో ఉండలని కోరారు. ఈ కార్యక్రమంలో లంగర్ హౌస్ అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులు ఆరెల్ల శ్రీశైలం యాదవ్ కోశాధికారి ఆరెల్ల వెంకటేశ్ యాదవ్ ఆరెల్ల కార్తీక్ యాదవ్,చందు యాదవ్,దిలీప్ యాదవ్,భరత్,ఆర్.శ్రీనివాస్ ఆలయ నిర్వాహకులు ఎన్.నర్సింగ్ రావు పాల్గొనటం జరిగింది.

# కవిత ప్లాన్ ఏంటీ



**నిజామాబాద్ :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజకీయ భవితవ్యం అగమ్యగోచరంగా మారింది. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో కలకలం సృష్టించాయి. దీంతో ఆధిపత్యపోరులో ఎవరి వైపు ఎవరుంటారనే చర్చ ప్రస్తుతం ఊపందుకుంది. బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్స్ ను సమర్థిస్తూ సంబరాలు చేసుకోవడం, దాన్ని ప్రశ్నిస్తూ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై చెలరేగిన దుమారం, ఆవిషయంలో పార్టీ తనకు మద్దతు ఇవ్వకోవడంపై ఆమె నర్మగర్భ వ్యాఖ్యలు చేయడంతో పరిస్థితి ఇంకా ముదిరింది. అయితే తాను పార్టీలో ఉండలేక, మరో పార్టీలో చేరలేక, కొత్త పార్టీ పెట్టలేక అంతర్గత మథనం కొనసాగుతోంది.తెలంగాణ ఉద్యమంలో టీఆర్ఎస్ పార్టీకి అనుసంధానంగా ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి పేరుతో సాంస్కృతిక భూమిక నిర్వహించారు. తదనంతరం కేటీఆర్ రాజకీయ రంగప్రవేశంతో పార్టీలో తన ప్రాభవం తగ్గినట్లు భావిస్తున్నారు. పార్టీ ప్రధాన నిర్ణయాల్లో ప్రముఖ పాత్ర నిభాయించిన ఆమె తండ్రి ఇచ్చిన బలంతో ఎదురులేని శక్తిగా పార్టీలో ఎదిగారు. పార్టీ పరిస్థితుల గురించి గ్రౌండ్ రియాలిటీస్ తెలిసిన కవిత కు పెద్దాయన కేసీఆర్ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారని చెబుతారు. అయితే రెండో టర్మ్ ఎన్నికల సందర్భంగా తిరిగి పోటీ చేసిన కవిత అదే పార్లమెంట్ పరిధిలో ఓటమి చవిచూడడం పార్టీలో ప్రాధాన్యత విషయంలో వెనుకబడ్డారు. ఆ సమయంలో కేటీఆర్ వర్గం ఆయన్ను ముఖ్యమంత్రి చేసే అవకాశాలున్నాయని అంతర్గతంగా ప్రచారం చేయడం. మీడియా కూడా ఆ విషయాన్ని హైప్ చేయడంతో దాదాపు నెల రోజుల పాటు అంతర్గతంగా పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు పార్టీ శ్రేణుల అభిప్రాయాన్ని సేకరించే పనిలో పడిన కేసీఆర్ ఒక్కసారిగా యూటర్న్ తీసుకొని ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టాలని, ఎవరు ఈ విషయంపై మాట్లాడినా చర్యలు ఉంటాయని హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది. అయితే ఈ విషయంలో కవిత, కేసీఆర్ ను ప్రభావితం చేసి ఉండవచ్చని కూడా కథనాలు వెలువడ్డాయి. కేటీఆర్ ఆ సమయంలో సీఎం కాకుండా అడ్డుగా నిలిచింది కవితనే అని కూడా పార్టీ వర్గాల్లో చర్చ జరిగింది. కవిత మొదటిసారి నిజామాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచిన తరువాత ఆ పార్లమెంట్ పరిధిలో ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు ఆమెకుఏర్పడిన తరువాత మద్దతుగా నిలిచారు. ఆ తరువాత పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ ను నియమించి పార్టీ పగ్గాలు పగ్గాలు అప్పగించడం, ఆ తరువాత ఎన్నికలో పార్టీ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే.అయితే ఎంపీ ఎన్నికల్లో తన ఓటమికి పార్టీ నాయకులే కారణమని అనుచర, సహచర వర్గాలతో వ్యాఖ్యానించడం. తరువాత లిక్కర్ కేసులో ఉచ్చు బిగుసుకొని జైలు పాలవ్వడంతో జరిగింది. అయితే జైలు నుంచి తిరిగి వచ్చిన తరువాత కవిత మౌనంగా ఉంటుందని భావించారు. కానీ అందుకు విరుద్ధంగా జాగృతి నాయకులను తిరిగి కార్యోన్ముఖులను చేస్తూ తన ప్రాభవాన్ని చాటుకునే ప్రయత్నంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం పనిగా పెట్టుకున్నారు.కార్యక్రమాలకు బిఆర్ఎస్ నాయకులు హాజరుకాకపోవడంతో కూడా పార్టీలో తనకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతోందని పసిగట్టి, తండ్రి కేసీఆర్ కు పార్టీ పరిస్థితిపై సూచనలు అందిస్తూనే, పార్టీలో తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ లేఖ రాయడం, ఆ లేఖ మీడియాకు బహిర్గతం కావడం, ఈ విషయంపై ఆమె సీరియస్ గా కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయని మీడియా ముందు వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది. ఒక సమయంలో కవిత కొత్తపార్టీ పెడుతుందని ప్రచారం జరిగింది. తనకు వ్యతిరేకంగా ప్రచారం చేసేందుకు పార్టీలోని బలమైన శక్తులు ప్రయత్నం చేస్తున్నట్లు గ్రహించిన ఆమె ఇంకా దూకుడు ప్రదర్శిస్తూ, మరికొన్ని కార్యక్రమాలను తీసుకున్నారు. కానీ ఆమె దూకుడును తట్టుకోలేకనే ఆమె కాళ్ళలో పార్టీ పెద్దలే కట్టే పెడుతున్న ఈ సమయంలో కవిత ఏం నిర్ణయం తీసుంటుందోననే చర్చ, ఊహాగానాలు కుప్పలు, తెప్పలుగా వినిపిస్తున్నాయి.

# నల్లపోచమ్మ దేవి,మహంకాళిదేవి ఆలయ బోనాలకు అతిరథ నాయకులు



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై19 (సూర్యరేఖ)** సబ్జిమండి గంగపుత్ర సంఘం వద్దగల శ్రీమహంకాళి దేవి ఆలయంలో గల అమ్మవారికి నల్లపోచమ్మ దేవి మహంకాళి దేవి ఆలయ కమిటీ 103వ వార్షిక బోనాల మహోత్సవం 2025 ఆదివారం, మధ్యాహ్నం 3.గం ఘనంగా జరిగే బోనాలు కార్యక్రమాలకు పలువురు ప్రముఖులను సాదరంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ముఖ్య అతిధులుగా కేంద్ర హోంవ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,తెలంగాణ వ్యవసాయం సహకార, హ్యాండ్లూర్స్ టెక్స్‌టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అటవీ పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి గోషామాబల్ ఎమ్మెల్యే రాజా సింగ్,కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముటా గోపాల్,చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు ఎంఎల్సీ కల్వకుంట్ల కవిత తదితరులు హాజరుకానున్నారని కమిటీ అధ్యక్షులు దొర్తుల శ్రీనివాస్ తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం..



**రామాయంపేట,జులై19(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణంలో ఆరవ వార్డ్ కు చెందిన కోనాపురం రాములు అనే పేద వృద్ధుడు గత వారం రోజుల క్రితం మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు,తెలంగాణ ఉద్యమకారుడు,కాంగ్రెస్ కార్యకర్త పుట్టి సందీప్ తన తల్లి దివంగత పుట్టి బాలమని జ్ఞాపకార్ధంగా వారి కుటుంబాన్ని పరామర్శించి వాళ్ళ దీనస్థితిని చూసి అతను చలించిపోయాడు. ఈ సంఘటనపై తక్షణమే స్పందిస్తూ కోనాపురం రాములు వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ.ఐదు వేలు అందించడం జరిగింది. ఆ కుటుంబానికి తాను ఎల్లవేళలా సాయాన్ని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సందీప్ తో పాటు రజక సంఘ పెద్దలు,ఆరో వార్డు యువ నాయకులు కొండాపురం మల్లేశం లింగం పరుపుగల్లా రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో అక్రమ బదిలీలను నిలిపివేయాలి..

**టిబిజికెఎస్ నాయకులు**



**మందమర్రి,జులై19 (సూర్య రేఖ)** రామగుండం రీజియన్ లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు సింగరేణి కార్మికులను సింగరేణి యాజమాన్యం అక్రమంగా బదిలీ చేయడాన్ని టిబిజికెఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జె.రవీందర్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఓ.రాజశేఖర్,లు శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా వ్యతిరేకించారు. గోదావరిఖని పరిధి రామగుండం రీజియన్ లోని సింగరేణి కార్మికులు మాదాసు రామ్మూర్తి, జాహిద్ పాషా,ఎర్ర కొమురయ్య,లను సింగరేణి యాజమాన్యం అక్రమంగా మణుగూరుకు బదిలీ చేయడాన్నీ వారు తీవ్రంగా వ్యతిరేకించారు. సింగరేణి సంస్థ ప్రతి ఆర్థిక సంవత్సరం వార్షిక లక్ష్యాలను అధిగమిస్తూ వేలకోట్ల రూపాయల లాభాలు రావడానికి ఎంతగానో శ్రమిస్తున్న కార్మికులను,కార్మిక నాయకులను విజిలెన్స్ దాడుల పేరుతో అక్రమ బదిలీలు చేయడం పట్ల యాజమాన్యం తీరుపై వారు తీవ్రంగా మండి పడ్డారు. అక్రమ బదిలీలు రాజకీయ ఒత్తిళ్ళ మేరకే జరిగాయని,సింగరేణి యాజమాన్యం రాజకీయ ఒత్తిళ్లకు కార్మికులను కార్మిక నాయకులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం ద్వార సంస్థలో పారిశ్రామీక అశాంతికి దారితీస్తుందని వారు హెచ్చరించారు. రాజకీయ పార్టీలు,నాయకులు శాశ్వతం కాదని,ఎల్లప్పుడు ఉండేది కార్మికులు కార్మిక నాయకులు అధికారులు,సింగరేణి సంస్థ మాత్రమేననే యదార్థాన్ని యాజమాన్యం గ్రహించాలని వారు కోరారు. కార్మిక వర్గంపై యాజమాన్యం రాజకీయ నాయకుల జులుం ఏంటని వారు ప్రశ్నించారు. సింగరేణి సంస్థను కాపాడుకునేది కార్మికులు, కార్మిక నాయకులు అధికారులు మాత్రమేనని రాజకీయ నాయకులు కాదని వారు స్పష్టం చేశారు. ఆకాశ రామన్న ఉత్తరాల పేరుతో కార్మిక వర్గంపై విజిలెన్స్ దాడులు పెరిగాయని ఎలాంటి ఆధారాలు లేకున్నా విచారణ పేరుతో కార్మికులను వేదనకు గురి చేస్తున్నారు. ఇంక్రిమెంట్లు కట్ చేస్తు,ఇతర ఏరియాలకు బదిలీలు చేసి, కార్మిక కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశ చరిత్రలోనే బొగ్గు పరిశ్రమ ఎంతో మంచి పేరు తెచ్చుకున్న చైర్మన్ బలరాం నాయక్ ఈ ముగ్గురు కార్మికుల అక్రమ బదిలీలను రద్దు చేసి వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని సింగరేణిలో పారదర్శకతను నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు.

## బోనాల పండుగ ముందస్తు సంబరాలు




**ముస్తాబాద్,జూలై19(సూర్య రేఖ):** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బోనాల పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు చక్కని వేషధారణతో బోనాలు సిద్ధము చేసుకొని పోతారాజుల నృత్యంతో బోనాల ఊరేగింపు చేయడము జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఎస్‌బీఐకి వరల్డ్ బెస్ట్ కన్స్యూమర్ బ్యాంక్ అవార్డు




**న్యూఢిల్లీ:** దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ).. 2025 సంవత్సరానికి గాను గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ నుంచి ప్రపంచంలోనే అత్యుత్తమ కన్స్యూమర్ బ్యాంక్ అవార్డును గెలుచుకుంది. ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్స్, బ్యాంకర్స్, విశ్లేషకుల నుంచి సేకరించిన వివరాలను మదింపు చేయటంతో పాటు సమగ్ర పరిశోధన, విశ్లేషణ ఆధారంగా ఎస్‌బీఐని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు గ్లోబల్ ఫైనాన్స్ వెల్లడించింది. కాగా బ్యాంక్ అభివృద్ధి వ్యూహానికి ఖాతాదారుల అనుభూతి మూలస్తంభమని ఎస్‌బీఐ చైర్మన్ సీ. శ్రీనివాసులు శెట్టి ఈ సందర్భంగా అన్నారు. ఖాతాదారులకు మరింత చేరువయ్యేందుకు ఎప్పటికప్పుడు కొత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ అవార్డు ఖాతాదారుల సేవలకు తమను మరింత కట్టుబడి ఉండేలా చేస్తుందన్నారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల సందర్భంగా ఈ ఏడాది అక్టోబరు 18న అమెరికాలోని వాషింగ్టన్‌లో జరిగే కార్యక్రమంలో ఎస్‌బీఐ చైర్మన్ శెట్టి ఈ అవార్డును అందుకోనున్నారు.

## పోస్టాఫీసులు వరుసగా మూడు రోజులు బంద్




దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని పలు పోస్టాఫీసులు మూడు రోజులపాటు తాత్కాలికంగా మూతపడ్డాయి. డిజిటల్ ఎక్సలెన్స్, జాతి నిర్మాణం దిశగా నెక్ట్స్ జనరేషన్ ఏపీటీ అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తపాలా శాఖ ప్రకటించింది. ఇందులో భాగంగా తిరుపతి డివిజన్ లోని అన్ని పోస్టాఫీసుల్లో ఈ నెల 22న అప్ గ్రేడ్ విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ అధునాతన డిజిటల్ ప్లాట్ఫామ్‌కు అవాంతరాలు లేకుండా సురక్షితంగా మారడానికి వీలుగా జూలై 19 నుండి 21 వరకు ప్రణాళికాబద్ధమైన డౌన్‌టైమ్ అమలు చేస్తున్నారు. దీంతో ఆయా రోజుల్లో పోస్టాఫీసులలో ఎటువంటి ప్రజా లావాదేవీలు జరగవని పోస్టాఫీసుల సీనియర్ సూపరింటెండెంట్ మేజర్ సయిదా తన్వీర్ ఒక ప్రకటనలో తెలిపారు. డేటా మైగ్రేషన్, సిస్టమ్ ధృవీకరణలు, కాన్ఫిగరేషన్ ప్రక్రియలను సులభతరం చేయడానికి, కొత్త సిస్టమ్ సజావుగా, సమర్థవంతంగా లైవ్ లోకి వెళ్లేలా చూసుకోవడానికి సేవల తాత్కాలిక నిలిపివేత అవసరమని వివరించారు. మెరుగైన వినియోగదారు అనుభవం, వేగవంతమైన సర్వీస్ డెలివరీ, మరింత కస్టమర్ ఫ్రెండ్లీ ఇంటర్ఫేస్‌ను అందించడానికి ఏపీటీ అప్లికేషన్‌ను రూపొందించారు. నెక్ట్స్ జనరేషన్ ఏపీటీ అప్లికేషన్ అమలులో భాగంగా జూలై 21న తెలంగాణలోని రంగారెడ్డి, నల్లగొండ, యాదాద్రి-భువనగిరి జిల్లాలు మినహా అన్ని పోస్టాఫీసుల్లో ఎలాంటి లావాదేవీలు జరగవని అసిస్టెంట్ పోస్ట్‌మాస్టర్ జనరల్ (టెక్-ఆపరేషన్స్) నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బంగారంపై లోన్ తీసుకోవాలనుకుంటున్నారా..
# అయితే ఇవి తప్పక తెలుసుకోండి



మన దేశంలో బంగారు ఆభరణాలకు ఎంతో క్రేజ్ ఉంది. అందుకే ధర ఎక్కువైనా బంగారం కొనుగోళ్లు భారీగా సాగుతున్నాయి. అయితే బంగారం ఆభరణాలుగా మాత్రమే కాకుండా డబ్బు అత్యవసరమైనప్పుడు తాకట్టుకు కూడా ఉపయోగపడుతుంది. అయితే బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకునేటప్పుడు కొన్ని విషయాలు తప్పక తెలుసుకోవాలని, లేదంటే నష్టపోవాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఆ విషయాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**బంగారంపై ఎంతవరకు రుణం పొందవచ్చు..?**
బంగారం విలువ ఆధారంగా దానిపై రుణం ఇస్తారు. దాన్నే లోన్ టు వాల్యూ నిష్పత్తి అంటారు. అంటే బంగారం మొత్తం విలువలో ఎంత శాతం రుణంగా ఇస్తారో అదే లోన్ టూ వాల్యూ అన్నమాట. ఆర్బీఐ నిబంధనల ప్రకారం ఈ %టీుఎ% నిష్పత్తి గరిష్ఠంగా 75 శాతం వరకు ఉండవచ్చు. అంటే మీ బంగారం విలువ రూ.లక్ష అయితే, మీరు గరిష్ఠంగా రూ.75 వేల వరకు రుణం పొందవచ్చు. బంగారం విలువను దాని స్వచ్ఛత, బరువు ఆధారంగా నిర్ణయిస్తారు. సాధారణంగా బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు గత 30 రోజుల్లో ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్ విడుదల చేసిన సగటు రేటు ఆధారంగా బంగారం ధరను నిర్ణయిస్తాయి.

**రుణ చెల్లింపు నిబంధనలు**
బంగారంపై రుణం తీసుకునే ముందు, వడ్డీ రేటు, రుణ కాలపరిమితి, చెల్లింపు నిబంధనలు, ప్రాసెసింగ్ ఫీజులు తదితర వివరాలను పూర్తిగా అర్థం చేసుకోవడం ముఖ్యం. ఏదైనా ఆకర్షణీయమైన ఆఫర్‌కు ఆకర్షితులయ్యే ముందు, దానిలోని ప్రతి లైన్‌ను జాగ్రత్తగా చదవాలి. కొన్నిసార్లు కొన్ని పథకాలు చాలా ఆకర్షణీయంగా కనిపిస్తాయి, కానీ వాటికి హైడింగ్ చార్జెస్ ఉంటాయి. కొన్నిసార్లు వడ్డీ పెరుగుతుంది. ఒక రోజు ఆలస్యమైతే భారీ జరిమానాలు ఉంటాయి. కాబట్టి ఎప్పుడైనా విశ్వసనీయ రుణదాత నుంచి రుణం తీసుకోవాలి. తక్కువ వడ్డీ రేట్లకు ఆకర్షితులై మోసపోవద్దు. చౌకగా కనిపించేది ఎల్లప్పుడూ చౌకగా ఉండదు.

**రుణం తీసుకున్న తర్వాత ధర మారితే..**
బంగారం ధరలు నిత్యం హెచ్చుతగ్గులకు లోనవుతుంటాయి. ధరల్లో కొద్దిగా తేడా ఉంటే ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ ధరల్లో భారీగా మార్పు జరిగితే మాత్రం మీరు తీసుకున్న లోన్‌పై ప్రభావం పడుతుంది. బంగారం ధర అధికంగా పెరిగితే మీరు అదే బంగారంపై మరి కొంత అదనంగా రుణం తీసుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ బంగారం ధర అధికంగా తగ్గితే మీరు తీసుకున్న లోన్ మొత్తంలో అసలు కొంత చెల్లించాల్సి వస్తుంది.

## మ్యూచువల్ ఫండ్స్‌లోకి మరో కొత్త కంపెనీ.. సెబీ నుంచి లైసెన్స్




ద వెల్త్ కంపెనీ అస్సెట్ మేనేజ్‌మెంట్ హోల్డింగ్స్ ప్రైవేటు లిమిటెడ్ (పాంటోమ్యాథ్ గ్రూప్ సంస్థ) మ్యూచువల్ ఫండ్స్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా సెబీ నుంచి తుది ఆమోదం పొందినట్టు ప్రకటించింది. దీంతో రూ.74 లక్షల కోట్ల మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమలోకి 'ద వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్' పేరుతో అధికారికంగా ప్రవేశించడానికి మార్గం సుగమం అయినట్టు తెలిపింది. సెబీ నుంచి సర్టిఫికేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ఈ నెల 18న మంజూరైనట్టు పేర్కొంది. సాధారణంగా ప్రైవేటు ఈక్విటీ మార్కెట్లో కనిపించే డేటా ఆధారిత పరిశోధన, వినూత్నమైన బోటమ్ అప్ విధానాలను తమ మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్టర్లకు అందించనున్నట్టు తెలిపింది.

**హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ లాభం జూమ్**
ప్రయివేట్ రంగ కంపెనీ హెచ్‌డీఎఫ్‌సీ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ(ఏఎంసీ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025%-%26) తొలి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. ఏప్రిల్-జూన్(క్యూ1)లో నికర లాభం 24 శాతం ఎగసి రూ. 748 కోట్లను తాకింది. గతేడాది(2024-25) ఇదే కాలంలో కేవలం రూ. 604 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం 25 శాతం జంప్‌చేసి రూ. 968 కోట్లకు చేరింది. గత క్యూ1లో రూ. 775 కోట్ల ఆదాయం నమోదైంది. కంపెనీ నిర్వహణలోని సగటు ఆస్తుల విలువ(ఏయూఎం) రూ. 6.71 లక్షల కోట్ల నుంచి రూ. 8.3 లక్షల కోట్లకు బలపడింది.

# భారత్ నుంచి ఏడుగురు.. సచిన్‌కు నో ప్లేస్



టీమిండియా- ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ రసవత్తరంగా సాగుతోంది. ఆండర్సన్- టెండుల్కర్ ట్రోఫీలో భాగంగా లీడ్స్‌లో జరిగిన తొలి టెస్టులో ఆతిథ్య జట్టు గెలిస్తే.. ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్ తొలిసారి విజయబావుటా ఎగురవేసింది. అయితే, లార్డ్స్‌లో ఆఖరి వరకు పోరాడిన గిల్ సేనకు చేదు అనుభవమే మిగిలింది. దీంతో ప్రస్తుతం ఇంగ్లండ్ 2-1తో ఆధిక్యంలో ఉండగా.. మాంచెస్టర్‌లోనూ తొలిసారి గెలిచి సిరీస్‌ను సమం చేయాలని టీమిండియా పట్టుదలగా ఉంది.

**అత్యుత్తమ టెస్టు ప్లేయింగ్ ఎలెవన్**
ఇక ఈ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు కామెంటేటర్ వ్యవహరిస్తున్న టీమిండియా వెటరన్ బ్యాటర్ ఛతేశ్వర్ పుజారా ఆసక్తికర ఎంపికతో ముందుకు వచ్చాడు. ఇరుజట్ల నుంచి 21వ శతాబ్దానికి గానూ తన అత్యుత్తమ టెస్టు ప్లేయింగ్ ఎలెవన్‌ను ప్రకటించాడు.

**దిగ్గజాలకు నో ప్లేస్**
అయితే, ఇందులో దిగ్గజ బ్యాటర్ సచిన్ టెండుల్కర్‌తో పాటు గౌతం గంభీర్, మాజీ కెప్టెన్లు మహేంద్ర సింగ్ ధోని, రోహిత్ శర్మలకు మాత్రం పుజ్జీ చోటివ్వలేదు. అదే విధంగా.. ఇంగ్లండ్ లెజెండరీ ఆటగాళ్లు సర్ అలిస్టర్ కుక్, జేమ్స్ ఆండర్సన్ లను కూడా పుజారా పట్టించుకోలేదు. ఇక తన కంబైన్డ్ జట్టుకు ఓపెనర్లుగా అలెక్ స్టెవార్ట్, రాహుల్ ద్రవిడ్‌లను ఎంచుకున్న పుజారా.. వన్‌డౌన్‌లో జో రూట్‌ను ఆడిస్తానని తెలిపాడు.

**భారత్ నుంచి ఏడుగురు**
మరోవైపు.. మిడిలార్డర్‌లో కీలకమైన నాలుగో స్థానంలో టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లిని ఎంపిక చేసుకున్న ఈ వెటరన్ బ్యాటర్.. ఐదో స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్‌ను ఎంపిక చేసుకున్నాడు. అదే విధంగా.. బౌలింగ్ విభాగంలోనూ టీమిండియా ఆటగాళ్లకే పుజారా పెద్ద పీట వేశాడు. పేస్ దళంలో జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీలకు చోటిచ్చిన పుజారా.. స్పిన్ విభాగంలో ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్‌లకు స్థానం కల్పించాడు. ఇంగ్లండ్ నుంచి ఇద్దరు సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్లు ఆండ్రూ ఫ్లింటాఫ్, బెన్ స్టోక్స్‌లను పుజారా ఎంపిక చేశాడు. మొత్తంగా టీమిండియా-ఇంగ్లండ్ 21వ శతాబ్దపు అత్యుత్తమ టెస్టు ప్లేయింగ్ ఎలెవన్‌లో నలుగురు ఇంగ్లండ్ ఆటగాళ్లకు మాత్రమే పుజారా చోటివ్వడం విశేషం. పన్నెండో ఆటగాడిగా మాథ్యూ హొగర్డ్‌ను పుజ్జీ ఎంచుకున్నాడు.

**ఎదురుచూపులే మిగిలాయి**
కాగా టీమిండియా తరఫున ఇప్పటి వరకు 103 టెస్టులు ఆడిన పుజారా 7195 పరుగులు సాధించాడు. ఇందులో 19 శతకాలు, 3 డబుల్ సెంచరీలు ఉన్నాయి. ఇక ఐదు వన్డేల్లో కలిపి 51 పరుగులు మాత్రమే చేసిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. ఐపీఎల్‌లో 30 మ్యాచ్‌లలో కలిపి 390 రన్స్ చేశాడు. చివరగా ఆస్ట్రేలియాతో ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్-2023 ఫైనల్ ఆడిన పుజారా.. టీమిండియాలో పునరాగమనం కోసం ఎదురుచూస్తున్నాడు. అయితే, యువ ఆటగాళ్లతో పోటీలో అతడు పూర్తిగా వెనుకబడ్డాడు.

పుజారా ఎంచుకున్న 21వ శతాబ్దపు భారత్- ఇంగ్లండ్ కంబైన్డ్ టెస్టు ప్లేయింగ్ ఎలెవన్ అలెస్ స్టెవార్ట్ (వికెట్ కీపర్), రాహుల్ ద్రవిడ్, జో రూట్, విరాట్ కోహ్లి, వీవీఎస్ లక్ష్మణ్, బెన్ స్టోక్స్, ఆండ్రూ ఫ్లింటాఫ్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్ షమీ, జస్‌ప్రీత్ బుమ్రా, మాథ్యూ హొగర్డ్

## ఐపీఎల్ సొమ్ముతో ఇంగ్లండ్ క్లబ్ క్రికెట్‌కు ఊపిరి..
## 60 వేల కోట్లు సమకూరేనా..?




టీ20 ఫార్మాట్‌ను కొత్త పుంతలు తొక్కించిన ఐపీఎల్‌ను మించిన లీగ్ ప్రపంచంలోనే లేదని చెప్పొచ్చు. మన దేశంలోనే కాదండోయ్.. విదేశాల్లోనూ సిస్టర్ ఫ్రాంచైజీలతో పొట్టి క్రికెట్‌ను శాసిస్తున్నారు ఐపీఎల్ జట్ల యజమానులు. ఈమధ్యే ఆర్థికంగా సతమతం అవుతున్న ఇంగ్లండ్ క్లబ్ క్రికెట్ కు ఊపిరిలూదేందుకు వీరంతా సిద్ధమయ్యారు. 'ది హండ్రెడ్ లీగ్'లో జట్లలో వాటాను కొనుగోలు చేసి తమ సామ్రాజ్యాన్ని విస్తరించారు. ఐపీఎల్ జట్లు తమతో చేయి కలిపిన వేళ రూ.60 వేల కోట్ల ఆదాయంపై కన్నేశారు హండ్రెడ్ లీగ్ నిర్వాహకులు. ఇంగ్లండ్‌లోని చిన్న చిన్న కౌంటీ క్లబ్‌లు ఆర్థిక వనరుల కోసం ఈసీబీ మీదనే ఆధారపడుతుంటాయి. ఈ నేపథ్యంలో ది హండ్రెడ్ లీగ్‌లో జట్లలో వాటాదారుగా చేరడంతో ఐపీఎల్ ఫ్రాంచైజీల పరిధి పెరగడం అటుంచితే.. ఇంగ్లండ్ క్లబ్ క్రికెట్ పురోగతికి ఈ ఒప్పందం ఏ మేరకు ఉపయోగపడుతుంది అనే దానిపై భిన్నాభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి.

ఎందుకంటే.. లియోనార్డ్ కర్టిస్ క్రికెట్ ఆర్థిక నివేదిక ప్రకారం ఇంగ్లండ్‌లోని మూడు ప్రధాన క్లబ్స్‌కు.. చిన్నాచితకా క్లబ్స్ మధ్య దూరం పెరుగూతూ వస్తోంది. సర్రే, ల్యాంక్‌షైర్, వార్విక్‌షైర్ క్లబ్స్‌కే 44 శాతం ఆదాయం సమకూరుతోంది. నార్తంప్టన్‌షైర్, లీసెస్టర్‌షైర్, డెర్బిషైర్ వంటి చిన్న క్లబ్స్ మాత్రం ఆదాయం లేక అల్లాడుతున్నాయి. ది హండ్రెడ్ లీగ్‌లో 8 జట్లను ఐపీఎల్ ఫ్రాంచైజీలు కొనుగోలు చేయడంతో తమకు న్యాయం జరుగుతుందని ఇంగ్లండ్ క్లబ్స్ ధీమాతో ఉన్నాయి.


ఏ జట్టు వాటా ఎంతంటే..?
ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీకి ఓవల్ ఇన్విసిబుల్స్ జట్టులో 49 శాతం వాటాను దక్కించుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు నార్తర్న్ సూపర్ చార్జర్స్‌లో వంద శాతం వాటాను సొంతం చేసుకోగా.. సథర్న్ బ్రేవ్ జట్టులో 49 శాతం వాటాను ఢిల్లీ క్యాపిటల్స్ వశమైంది. మాంచెస్టర్ ఒరిజినల్స్ జట్టులో 70 శాతం షేర్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ కొనుగులో చేసింది. మిగతా నాలుగు జట్లకు అమెరికా పెట్టుబడిదారులు అండగా నిలిచారు.

# స్పోర్ట్స్

## టైటిల్‌కు అడుగు దూరంలో ఆగిపోయిన అర్జున్..
## ప్రజ్ఞానందకు ఓదార్పు విజయం



ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ టూర్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఎరిగేసి పోరాటం ముగిసింది. తొలి రౌండ్ నుంచి సంచలన విజయాలతో సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లిన ఈ యువకెరటం టైటిల్‌కు అడుగు దూరంలో ఆగిపోయాడు. ఈ టోర్నీలో సెమీస్‌కు చేరిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన తెలంగాణ కుర్రాడు అర్మేనియాకు చెందిన లెవాన్ అరోనియన్ చేతిలో అనూహ్యంగా కంగుతిన్నాడు. లాస్ వేగాస్ వేదికగా శనివారం జరిగిన పోరులో గట్టిగానే పోరాడిన అర్జున్ ప్రత్యర్థిని నిలువరించలేకపోయాడు. తొలి గేమ్‌లో అవకాశాలు వచ్చినప్పటికీ సద్వినియోగం చేసుకోలేక 0-2తో ఓటమి పాలయ్యాడు. వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించి టైటిల్‌పై ఆశలు రేపిన ప్రజ్ఞానంద క్వార్టర్స్‌లోనే వెనుదిరిగిన విషయం తెలిసిందే. ప్రపంచంలోని గ్రాండ్‌మాస్టర్లు హోరాహోరీగా తలపడుతున్న ఈ టోర్నీలో ప్రజ్ఞానంద మరో విజయం సాధించాడు. సెమీస్ అవకాశం చేజార్చుకున్న అతడు మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో అదరగొట్లాడు. తనమార్క్ ఆటతో విన్సెంట్ కెయ్‌మర్(జర్మనీ)ని మట్టికరిపించాడు ప్రజ్ఞానంద . నల్లపావులతో ఆడిన భారత స్టార్ తొలి రౌండ్‌ను డ్రాగా ముగించాడు. ఆ తర్వాతి రౌండ్‌లో అంతుచిక్కని విధంగా ఆడుతూ 1.5-0.5తో ప్రత్యర్థిని ఓడించాడు. మరోవైపు నార్వే దిగ్గజం కార్ల్‌సన్ కూడా విక్టరీ కొట్టాడు. ఉజ్బెకిస్థాన్ ప్లేయర్ జవోఖిర్ సిందారవోపై అద్భుత విజయంతో మూడో స్థానం రేసులో నిలిచాడు.



# ముందురోజే 'హరి హర వీరమల్లు' పెంచిన టికెట్ ధరలు!

అమరావతి: పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతికృష్ణ దర్శకులు. నిధి అగర్వాల్ కథానాయిక. ఏఎం రత్నం నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతి ఇస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సినిమా విడుదలైన మొదటి రెండు వారాలు రేట్లు పెంచేందుకు అనుమతి ఇవ్వాలని చిత్ర నిర్మాత ప్రభుత్వాన్ని కోరగా, కేవలం మొదటి 10 రోజులకే రేట్లు పెంచడానికి ప్రభుత్వం అవకాశమిచ్చింది. అంటే జులై 24 నుంచి ఆగస్టు 2 వరకూ పెంచిన టికెట్ ధరలు అమల్లో ఉంటాయి. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒక్కో లోయర్ క్లాస్‌పై రూ.100 (జీఎస్టీతో కలిపి) అప్పర్ క్లాస్‌పై రూ.150 (జీఎస్టీతో కలిపి) పెంచుకునే వెసులుబాటు కల్పించగా, మల్టీప్లెక్స్‌లో రూ.200 (జీఎస్టీతో కలిపి) వరకు పెంచేందుకు అనుమతి ఇచ్చింది. అలాగే విడుదలకు ముందు రోజైన జులై 23న (బుధవారం) రాత్రి 9గంటల పెయిడ్ ప్రీమియర్‌కు కూడా పచ్చజెండా ఊపింది. ఈ టికెట్ ధర రూ.600 (జీఎస్టీ అదనం) నిర్ణయించారు. ఎంపిక చేసిన కేంద్రాల్లో మాత్రమే ఈ షోకు అనుమతి ఉంది. సినిమా విడుదల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో పాటు, పోలీస్‌శాఖకు కూడా మార్గనిర్దేశం చేసింది. మరోవైపు తెలంగాణలో టికెట్ ధరలను పెంచాలని కోరుతూ నిర్మాత ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారు. దీనిపైనా త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. చారిత్రక ప్రాధాన్యం ఉన్న సినిమా కావడంతో అనుమతి లభించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. బెనిఫిట్ షోల విషయంలోనూ స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. తెల్లవారుజామున 4గంటల షోతో పాటు, విడుదలకు (%ష్ఘుతీఱ ష్ఘుతీఖు జవవతీఖు ఝశ్రీశ్రీబ తీవశ్రీఖుంవ ఱ్ఖవ%) ఒకరోజు ముందు ఇక్కడ కూడా షో వేసే అవకాశం ఉంది.


# 'సన్ ఆఫ్ సర్దార్2' విడుదల వాయిదా.. కొత్త తేదీ ఇదే



ఇంటర్నెట్‌డెస్క్: తెలుగులో విజయవంతమైన 'మర్యాద రామన్న'కు రీమేక్‌గా వచ్చిన 'సన్ ఆఫ్ సర్దార్' బాలీవుడ్‌లో ఘన విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. దానికి కొనసాగింపుగా వస్తున్న తాజా చిత్రమే 'సన్ ఆఫ్ సర్దార్ 2' అజయ్ దేవగణ్ మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సీక్వెల్ జులై 25న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. అనివార్య కారణాల వల్ల ఈ మూవీ విడుదల వాయిదా వేస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఒక వారం ఆలస్యంగా ఆగస్టు 1న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. విజయ్ కుమార్ అరోరా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌తో పాటు, పాటలు కూడా ప్రేక్షకులను విశేషంగా అలరిస్తున్నాయి.

# హిందీలో 'సామ్రాజ్య' పేరుతో రాబోతున్న విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'

స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్‌డమ్'. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జూలై 31న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమాను హిందీలో విడుదల చేయట్లేదని కొన్ని రోజులుగా రూమర్స్ వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ రూమర్స్‌కి చెక్ పెడుతూ హిందీలో విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను హిందీలో కూడా జూలై 31న విడుదల చేయబోతుండగా.. టైటిల్ మాత్రం ఛేంజ్ చేశారు. కింగ్‌డమ్‌కి బదులుగా ఈ చిత్రం సామ్రాజ్య పేరుతో హిందీలో విడుదల కాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రయూనిట్ కొత్త పోస్టర్‌ను పంచుకుంది. కింగ్‌డమ్ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నది. సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్ అందిస్తున్నాడు.






# నా కలలు తనవిగా భావిస్తాడు.. విజయ్ దేవరకొండపై తమ్ముడు పోస్ట్

ఇంటర్నెట్ డెస్క్: విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న సినిమా 'కింగ్డమ్' ఇటీవల ఈ చిత్రం నుంచి 'అన్నా అంటేనే..' పాట విడుదలైన విషయం తెలిసిందే. అన్నదమ్ముల అనుబంధాన్ని చూపేలా ఉన్న ఆ పాట విని తాను భావోద్వేగానికి గురైనట్లు విజయ్‌దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ పోస్ట్ పెట్టారు. వారిద్దరి చిన్నప్పటి ఫొటోలతో చేసిన వీడియోను పంచుకున్నారు. "ఈ పాట విని ఎమోషనల్ అయ్యాను. నాకెప్పుడు కష్టం వచ్చినా విజయ్ నాకోసం ముందుంటాడు. నా కలలను తనవిగా భావిస్తాడు. మన తోబుట్టువులు బయటకు కనిపించకుండానే మనపై ఎంత ప్రేమ చూపిస్తారో నాకు మా అన్నను చూసే అర్థమైంది. మన నుంచి ఏమీ ఆశించకుండానే ఎంతో ప్రేమ చూపిస్తారు. బహుశా ఈ పాట మా ఇద్దరి కోసమే రాసి ఉంటారు. అన్న అంటే నీలా ఉండాలి" అంటూ విజయ్ దేవరకొండను ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. తాజాగా 'కింగ్డమ్' నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ విజయ్ దేవరకొండపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "విజయ్ 'అర్జున్ రెడ్డి'లో ఒకలా కనిపించారు. 'గీత గోవిందం'లో మరోలా కనిపించారు. ఈ రెండు సినిమాల తర్వాత అతడు తన నటనకు తగిన సినిమాలు చేయలేదని అలాంటి కథలు రాలేదని ప్రేక్షకుల్లో కంప్లైంట్ ఉంది. 'కింగ్డమ్'తో అది పోతుంది. విజయ్‌కు ఈ సినిమా సరిగ్గా సరిపోతుంది" అని అన్నారు. దీంతో 'కింగ్డమ్'పై అంచనాలు నెలకొన్నాయి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,